# సంపద సృష్టించే సత్తా చంద్రబాబుకు ఉంది : టిజీ భరత్

కర్నూలు న్యూసిటీ, జులై 14, ప్రభాతవార్త:
రాష్ట్రంలో సంపద సృష్టించే సత్తా ఒక చంద్రబాబు నాయుడుకు మాత్రమే ఉందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టిజీ భరత్ అన్నారు. నగరంలోని 23వ వార్డు శ్రీరాం నగర్‌లో పర్యటించి ఇంటింటికి తిరిగి ప్రజలను కలిశారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటి కరపత్రాలు ప్రజలకు అందించి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే టిడిపి గెలువాలన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ఉంటుందన్నారు. టిడిపి మొదటి విడత మేనిఫెస్టోతో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు నాయకత్వం అవసరమని టిజీ భరత్ అన్నారు. రాష్ట్రంలో సంపద సృష్టించే సత్తా ఉన్న నాయకుడు చంద్రబాబు అన్నారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే కర్నూలులో అన్ని విధాల అభివృద్ధి చేస్తానన్నారు. పరిశ్రమలు ఉంటే యువతకు ఉద్యోగాలు రావడంతో పాటు అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఒక్కఅవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి చూడాలని ప్రజలను



టిజీ భరత్ కోరారు. కార్యక్రమంలో టిడిపి నేతలు గున్నా మార్క్, ఆజయ్, ఉదయ్, జుబేర్, విజయ్, మధు, ముత్తు, చిన్న, అనిల్, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష.. ప్రతి పేదవానికి అండ

శ్రీశైలంప్రాజేక్టు, జులై14, ప్రభాతవార్త
ఏపి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన మోహన్‌రెడ్డి అమలు పరుస్తున్న జగనన్న సురక్ష ప్రతి పేదావానికి ఆండగా నిలుస్తుందని శుక్రవారంనాడు శ్రీశైలంప్రాజేక్టు సుండిపెంట గ్రామం సచివాలంలో జరిగిన వాలంటరీలు, సచివాలయ ఉధ్యోగులు, కాలనీ వాసుల సమావేశంలో శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పునర్ఘుఘూంఘంటించారు. ఇప్పటికే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు 99 శాతం వరకు అందాయని మిగత 1శాతం కూడా పూర్తిచేసేందుకు ప్రతి పేదావాని వద్దకు ప్రభుత్వ యంత్రాంగం చేరి సమస్యల పరిస్కారానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజారంజకమైన పాలనను ప్రతి ఒక్కరం స్వాగతించాలని కొరారు. పేదలకు అండగా ఉంటూ సంక్షేమ పథాకాలను అందించడం జరుగుతుందని చెప్పారు. ఇందుకు కారణం సచివాలయ ఉధ్యోగులు, వాలంటరీలు, అదికార యంత్రాంగం అందరి కృషి పలితం అని వ్యాక్యనించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, శ్రీశైలం మండలం తహశీల్దార్ రాజేంద్రసింగ్, స్థానిక నాయకులు గుండయ్య, ప్రవీణ్, వెంకటరెడ్డి, రఫీ తదితరులు పాల్గోన్నారు.






# వైఎస్సార్ - టీడీపీలో.. వర్గపోరు..!

- కోడుమూరు పైనే కన్నేసిన అధినేతలు
- హ్యాట్రిక్ కోసం జగన్.. పరువు కోసం బాబు



మరో 9 నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్తం అవుతున్న విషయం తెలిసిందే. ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగే పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిచి మరో సారి అధికారం చేపట్టాలనే లక్ష్యంతో వైకాపా అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ దిశగా అడుగులు వేస్తున్న విషయం విదితమే. ఇదే విధంగా గత ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇవ్వండని ఓటర్లను ఎరవేసి అధికారంలోకి వచ్చిన వైకాపా పార్టీని ఈ ఎన్నికల్లో ఓడించాలనే వ్యూహ ప్రతి వ్యూహాలతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే రాష్ట్రం అంతా పర్యటిస్తుండగా, మరో పక్క తనయుడు నారా లోకేస్ పాదయాత్రలు సాగిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇలా ఇరు పార్టీల అధినేతలు ఎవరికి వారు వచ్చే ఎన్నికలను సవాలుగా తీసుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా రాజకీయాలు వెడెక్కాయి. ఇలా ఇరు పార్టీల అధినేతలకు ఎన్నికల్లో ఎవరి వ్యూహాలు వారివి ఫలించాలన్నా.. వారికి ముఖ్యంగా ఆయా నియోజకవర్గాలల్లో బరిలో దించే అభ్యర్థులే కీలకంగా మారే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఇందులో భాగమే అభ్యర్థుల కోసం నేతలు సర్వేలు, రాజకీయ పరిశీలకులతో అన్వేశిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇది ఇలా ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థుల సర్వేలు ఎలా ఉన్నా.. ఇరు పార్టీల అధినేతలకు కోడుమూరు అసెంబ్లీపైనే ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు తెలిసింది. కోడుమూరు,ప్రభాతవార్త :

వర్గపోరుతో అభ్యర్థుల గెలుపుపై మల్లగులాలు : ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఈ నియోజక వర్గంలో జరిగే ఎన్నికలు సవాళ్లకు .. ప్రతి సవాళ్లకు కోడుమూరు వేదికగా మారనుంది. నియోజక వర్గంలో వైకాపా, తెలుగుదేశం పార్టీలో నెలకొన్న వర్గపోరు రాజకీయాలతో ఇరు పార్టీల్లోను అభ్యర్థుల జయాప జయాలు ఎలా ఉంటాయోనన్న విషయంపై రాజకీయ పరిశీలకుల మెదడ్లు పదునెక్కు తున్నాయి. ఈ స్థానంపై తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఎంతో కాలం నుంచి కోడుమూరులో పాగా వేసేందుకు చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టుతునే వచ్చాయి. గత 1985లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మా త్రమే తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం. శిఖామణి గెలుపుతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తరువాత నుంచి జరిగిన ఏ ఎన్నికల్లో కూడా టీడీపీ అభ్యర్థులు గెలిచిన దాఖలాలు లేవు. అందు కోసం ఈ సారి జరిగే ఎన్నికల్లో నైనా పరువు నిలబెట్టుకోవాలనే ఏకైక లక్ష్యంతో టీడీపీ వ్యూహరచనలు పన్నుతోంది. నాటి నుంచి నేటి వరకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కోడుమూరు నియోజక వర్గంలో నెలకొన్న వర్గ పోరు రాజకీయాలతోనే ప్రతి సారి జరిగే ఎన్నికల్లో ఓటమి పాలవుతోందన్న విషయంపై నేడు ఆ పార్టీ అధినేతతో పాటు కీలక నేతలంతా మల్లగులాలు పడుతున్నట్లు తెలిసింది. ఈ నియోజకవర్గంలోని టీడీపీ నేతల మధ్య ఉన్న అంతర్గత రాజకీయ విభేదాల నుంచి ఏ విధంగా నెట్టుకొస్తారో.. వాటిపైనే ఈ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ గెలుపోటములు ఆధారపడ్డాయనేది స్పష్టం అవుతోంది.

**వైకాపాలోనూ.. ఇదే.. పరిస్థితి :** కోడుమూరు నియోజకవర్గంలో వైకాపాలో కూడా వర్గ పోరు రాజకీయాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ప్రస్తుతం కోడుమూరు ప్రాతినిద్యం వహిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌ను విభేదిస్తున్న మరో వర్గం నేత మధ్య రాజకీయ విభేదాలు గత మూడున్నర ఏళ్ల నుంచి కొనసాగుతూ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఇక్కడ నెలకొన్న వర్గపోరు రాజకీయాలతో ఈ ప్రభావం వచ్చే ఎన్నికల్లో వ్యతిరేక పవనాలు వీచే పరిస్థితులు ఉన్నాయనే విషయంపై ఆ పార్టీలోని నేతలు సమాలోచనలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ విధంగా నెలకొన్న రాజకీయాలను అవకాశం దక్కించుకోవాలనే ఆశతో వైకాపా నుంచి బరిలో దిగేందుకు ఆశావాహులు తెరపైకి వస్తున్నారు. ఏది ఎమైన వచ్చే ఎన్నికల్లో కోడుమూరు అసెంబ్లీ స్థానాన్ని మరో సారి కైవసం చేసుకొని వైకాపాలోని అధిష్టానం నేతలు హ్యాట్రిక్ సాధించాలనే దిశగా పావులు కదుపుతోంది. ఈ లక్ష్యాన్ని అధిగమించాలంటే ఇక్కడ నెలకొన్న వర్గ పోరు రాజకీయాలపై నేతల వ్యూహాలబట్టే లక్ష్యాన్ని సాధిస్తారనేది కొసమెరుపు.



# బాలికపై ముగ్గురు యువకుల అత్యాచారం, ఆపై..హత్య..!

- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

మంత్రాలయం, జూలై 14, ప్రభాతవార్త:
మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామానికి కూతవేటు దూరంలో ఉన్న గిల్లేస్గూరు క్యాంపు గ్రామంలోదారుణం జరిగింది. ఓ బాలికను ముగ్గురు యువకులు అత్యాచారం చేసి ఆపై హత్య చేశారు. అనంతరం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించారు. వివరాల మేరకు గోనెగండ్ల పట్టణానికి చెందిన బుడగజంగాల పెద్దన్న, యల్లమ్మ దంపతులు గత సుమారు 30 ఏళ్ళక్రితం కర్ణాటకలోని గిల్లేస్గూరు క్యాంపు అనేగ్రామంలో నివాసం ఉంటున్నారు. వీరికి ఏడుమంది కుమార్తెలు కాగా ఒక కుమారుడు సంతానంగా ఉన్నారు. వీరు చిన్నచిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే వీరి పెద్ద కుమార్తె ఈరమ్మ(17) వ్యాపారం చేయడానికి పక్కనున్న గ్రామానికి వెళ్ళింది. అయితే అదేగ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ఆ బాలికపై కన్నేశారు. ఒంటరిగా బాలికను అడవిలోకి తీసుకెళ్ళి మొదటగా అత్యాచారం చేసి హత్య చేశారు. ఆపై ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు చెట్టుకు ఉరివేశారు. పోలీసులు ముగ్గురు నిందితులను పట్టుకోవడానికి గాలించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మరో యువకుడు పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కర్ణాటక పోలీసులు తెలిపారు.






# ఇష్టారాజ్యంగా ప్రైవేట్.. పాఠశాలల వాహనాలు..!

- ఒకరుచేసే తప్పులకు.. చిన్నారులు ఎందుకు శిక్షను అనుభవించాలి
- సంఘటన జరిగినప్పుడే అధికారుల హడావిడి

నంద్యాల విద్య, జులై 14, ప్రభాతవార్త:
గత ఏడాది ఆత్మకూరు బస్టాండ్ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు కింద మహానంది మండలం బొల్లవరం గ్రామానికి చెందిన ఓ విద్యార్థిని సోదరి కిందపడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. అధికారులను, పోలీసులను మేనేజ్ చేసుకొని కేసులు లేకుండా చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. నిబంధనల మేరకు ఖచ్చితమైన నియమాలు పాటించాలని అధికారులు తెలుపుతున్నారు. విద్యాసంస్థ బస్సు వాహనం నడిపే వ్యక్తి వయసు 60 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండరాదు. యమించుకునేటప్పుడు ఆర్టీఏ కారాయలయం ఇచ్చిన లైసెన్స్ వివరాలు ధృవీకరించాలి. కనీసం ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న డ్రైవర్లను నియమించుకోవాలి. ప్రతి డ్రైవర్‌కు హెల్త్‌కార్డును అమలు చేయాలి. డ్రైవర్ నియామకం గురించి తల్లిదండ్రుల కమిటీకి తెలియపరచాలి. ప్రతివాహనంలో పేజి నంబర్లతో కూడిన ఫిర్యాదు పుస్తకం ఉండాలి. వాహనంలో అత్యవసర ద్వారం అనే పెద్ద అక్షరాలతో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉండాలి. ప్రథమ చికిత్స పెట్టె వాహనంలో ఉంచి అందులో మందులు ఉంచాలి. విద్యార్థులను సురక్షితంగా ఎక్కేందుకు, దిగేందుకు ఓ పార్కింగ్ స్థలం ఉండాలి. ప్రతి విద్యార్థి బస్సులో అటెండర్ ఉండాలి. అటెండరు ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపడానికి అనుమతించరాదు. రవాణాశాఖ అధికారులు సూచించిన విధంగా డ్రైవర్, అటెండర్ యూనిఫాం ధరించాలి. బస్సులో ఒక అగ్ని మాపక యంత్రం ఇంజన్ కంపార్టమెంటు దగ్గర డ్రై పౌడర్ ఉండాలి. బస్సులో సీట్ల కింద బ్యాగుల కోసం ర్యాక్‌లు ఏర్పాటు చేయాలి. బస్సులో సీటింగ్‌కు మించి విద్యార్థులను తీసుకెళ్లారాదు. సుప్రీంకోర్టు అదేశాల మేరకు విద్యార్థినిల రక్షణ కోసం ప్రతి విద్యాసంస్థ బస్సులో సీసీ కెమెరాలు, మహిళా అటెండర్లు ఉండాలనే నిబంధనలు అమలు చేయాల్సి ఉంది. ఆటోలలో బడి పిల్లల ప్రయాణం ప్రమాదకరం, నిషేదం చట్టరీత్యా నేరం. జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాసంస్థలు నిర్వహిస్తున్న బస్సులు నిబంధనలు పాటించకుండా అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలు చోటుచేసుకుంటున్నాయి.

**పుట్టు గొడుగుల్లా వెలసిన ప్రైవేట్ పాఠశాలల విద్యా ప్రమాణాలు, ఫీజుల మోత ఎలా ఉన్నప్పటికి ఇంటి నుంచి పాఠశాలకు వెళ్లెందుకు విద్యార్థుల కోసం ఉపయోగించే ప్రైవేట్ పాఠశాలల బస్సులపై అయా పాఠశాలల యాజమాన్యాలు అధికారులు తూతుమంత్రంగా వ్యవహారిస్తున్నారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. సంఘటన జరిగినప్పుడు రోధించేకంటే విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నేటికి పాటించడం లేదు.**

# రిపీట్ కానుందా..?

- ఎమ్మెల్యే హాజరవుతారా.... ? కారా...?

మిడుతూరు, జూలై14, ప్రభాతవార్త ;
మండలంలోని నాగలూటి గ్రామంలో గతంలో జరిగిన పరిస్థితులే నేడు పగిడ్యాల, నందికొట్కూరు మండలాల్లో రిపీట్ కానుందా...? గత యేడాది నాగలూటి గ్రామంలో నూతన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలను అప్పటి భారీ నీటిపారుదలశాఖ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిలు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారు. అయితే స్థానిక ఎమ్మెల్యే తొగరు ఆర్థర్ ఈ కార్యక్రమానికి హాజరు కాలేదు. దీనిపై చర్చ జరిగి ప్రోటోకాల్ విషయం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దాకా వెళ్లింది. కాగా తాము ఎమ్మెల్యేకు సమాచారం ఆచ్చామని అధికారులు అన్న తర్వాత కాలక్రమేణా సమస్య మరుగున పడిపోయింది. అయితే నేడు నందికొట్కూరు పట్టణంలో పగిడాల మండలకేంద్రంలో ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవానికి సాంస్కృతిక పర్యాటకశఖ మంత్రి రోజా, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి హాజరుకానున్నారు. అయితే అందరి నోటా ఇదే చర్చ. ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే హాజరవుతారా..? కారా..? ఎమ్మెల్యేను పర్యాటక శాఖ సంబంధించిన అధికారులు ఆహ్వానించారా... ఒక వేళ ఆహ్వానించినా ఎవరు ఆహ్వానించారు అనే విషయంపై కూడా ముమ్మరంగా చర్చ జరుగుతుంది. అయితే నాగలూటిలో జరిగిన పరిస్థితులే ఇప్పుడు రిపీట్ కానున్నాయా... మరోసారి ప్రోటోకాల్ మాట తెరపైకి రానుందా.. ఇక ప్రారంభోత్సవ ఆహ్వాన నెపం ఎవరిపైన నెట్టను న్నారు. ఏది ఏమైనా మరోసారి ఇండోర్ స్టేడియం ప్రారంభోత్సవ కార్యక్రమం చర్చగా మారబోతుంది. మరోసారి ఎమ్మెల్యే ఆర్థర్, శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డిల మధ్య నెలకొన్న విభేధాలు మరోసారి భగ్గుమనే పరిస్థితులు నెలకొనబోతున్నాయనడంలో ఏమాత్రం సందేహం లేదు.





# ఆరోగ్యంతోనే సమర్ధవంతంగా విధులు

- మొదటిసారిగా నంద్యాల్లో పోలీసులకు దర్బార్

నంద్యాల క్రైం, జులై 14, ప్రభాతవార్త:
ఆరోగ్యంగా ఉన్నప్పుడు సమర్థవంతంగా నిర్వహించడానికి వీలు ఉంటుందని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల నూతన జిల్లాగా ఏర్పాటు అయిన మొట్టమొదటి సారిగా నంద్యాల్లో పోలీస్ దర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా సాయిధ పోలీస్ బలగాలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు. శుక్రవారం పోలీస్ దర్బార్ కార్య క్రమాని జిల్లా ఎస్పీ అధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కష్టాలు, సమస్యలు ఉంటే మాతో పంచుకోవాలని తద్వారా సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ముందుగా సిబ్బంది జిపిఎఫ్ లోన్, కో-అపరేటివ్ లోన్, బందోబస్తు పికేటింగ్ డ్యూటీలు, సరెండర్ లీవ్‌లు ప్రముఖుల బందోబస్తు సమస్యలపై జిల్లా ఎస్పీకి తెలియజేశారు. ఎఆర్ పోలీసుల దైవనందిన విధులు సవాళ్లతో కూడుకున్నవి అన్నారు. ఆరోగ్యానికి అత్యధి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎఆర్ సిబ్బందికి మెడికల్ క్యాంపులు నిర్వహించి అందరికి పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్యంగా ఉండడానికి యోగ, ధ్యానం, గూర్చి ప్రత్యేక తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలు మరో సారి గుర్తుచేసుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. మీ ఆరోగ్యంతో పాటు మీ పిల్లలకు మంచి విద్యను ఇవ్వడం కొరకు కృషిచేయాలన్నారు. సహాయం కావాలంటే నేరుగా నన్ను సంప్రదించవచ్చు అన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎఆర్ డిఎస్పీ రంగముని, రిజర్వు ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# హుండి ఆదాయం రూ.35 లక్షలు

మహానంది, జులై 14, ప్రభాతవార్త:
ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో ఉభయ దేవాలయాల హుండి లెక్కింపు ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఉభయ దేవాలయాల నుండి రూ. 34.59,114లు, అన్నదానం ద్వారా రూ. 50,954లు, గోశాల ద్వారా రూ. 23,847లు మొత్తం రూ. 35, 33,915లు ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఆలయ అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# నేడు పగిడ్యాల విచ్చేస్తున్న మంత్రి రోజ

పగిడ్యాల, జూలై 14, ప్రభాతవార్త
పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానం శివారులో రూ. 1.19కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రారంభానికి శని వారం అంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక, యువజనాభివృద్ధి శాఖమంత్రి వర్యులు శ్రీమతి అర్.కె. రోజ, అంధ్రప్రదేశ్ శాప్‌చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి విచ్చేస్తున్నారనీ వైకాపా నాయకులు శుక్రవారం సాయంత్రం తెలిపారు. నందికొట్కూరులో రూ. 1.19కోట్లతో నిర్మించిన ఇండోర్ స్టేడియం ప్రారంభము చేసిన అనంతరం పగిడ్యాల ఇండోర్‌స్టేడియం ప్రారంభిస్తారనీ, అందుకు సంబంధించిన అన్నిఏర్పాట్లు చేపట్టామనీ, వైకాపా నాయకులు, కార్యకర్తలు అభిమానులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ వైకాపా నాయకులు కోరారు.



# అవినీతి ప్రభుత్వాన్ని అంతమొందిస్తాం

-ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసిన జనసేన నాయకులు

నంద్యాల, జులై 14, ప్రభాతవార్త:
అనినీతి ప్రభుత్వాన్ని అంతమొందించడమే ధ్యేయంగా జనసేన కార్యకర్తలు పోరాటం కొనసాగిస్తామని నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణంలో శ్రీనివాస సెంటర్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రులు వైసీపీ నేతలు పవన్ కళ్యాణ్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యాలను వారు ఖండించారు. నిజాయితీ పరుడైన పవన్ కళ్యాణ్‌కి కేసులు వున్న జగన్‌కు పొంతన లేదని విమర్శించారు. అక్రమ కేసులు బనాయించాలని చూస్తే చుస్తు ఊరుకునేది లేదని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామంటూ హెచ్చరించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జనసేపార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు సంసిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పిడతల సుధాకర్, సందీప్, సురేష్, సాయి జనసైనికులు పాల్గొన్నారు.



# ఆగస్టు 31కి.. రీ సర్వే పూర్తి చేయాలి



: జగనన్నకి చెబుదాం - స్పందన అర్జీలు రీ ఓపెన్ కాకూడదు
: ఓటరు నమోదు ప్రక్రియ జాగ్రత్తగా చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు, జూలై 14, ప్రభాతవార్త :
ఆగస్టు 31వ తేదీకి రీ సర్వే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వివిధ అంశాల మీద జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టర్ జి.సృజన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆగస్టు 31 వ తేది లోపల జిల్లాలో జరుగుతున్న రీ సర్వే పనులు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో చాలా మండలాల్లో రీ సర్వే నెమ్మదిగా జరుగుతున్నదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కన్నమడకల, లోద్దిపల్లెలో 9(2) నోటీసులు ఇచ్చి రీసర్వే త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి మీద లేని వ్యక్తుల పేర్లు రికార్డుల్లో పొరపాటున నమోదు చేశారని ఆ భూమి ప్రబుత్వ భూమి కిందికి వస్తుందని అందుకు సంబంధిత చర్యలు తీసుకోవాలని ఓర్వకల్లు తహసిల్దార్ ని ఆదేశించారు. జిల్లాలో కొన్ని చోట్ల స్టోన్ ప్లాంటేషన్ జరగవలసి ఉన్నది కావున దానికి సంబంధించిన పనులు వెంటనే చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వామిత్వ లాండ్స్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దకడుబూరు లో గ్రౌండ్ ట్రూతింగ్ జరుగుతుందని రోవర్ అవసరం ఉందని తహసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా, ఆదోని సబ్ కలెక్టర్ వెంటనే సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేసుకొని

# సమాజానికే ఆదర్శం కురుపాటి పాండురంగ చౌదరి..

**: మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాటిన వేలాది మొక్కల కు ఊపిరి**
**: ప్రజాహితం కోసం పాటుపడే ప్రజా సేవకుడు**
**: ప్రతి సంవత్సరం కార్తీక మాసానికి ఉసిరి చెట్టుకు పూజలు**
**: నాలుగు సంవత్సరాలుగా ప్రజల్లో స్మరించుకున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురుపాటి పాండురంగ చౌదరి**

**ఆత్మకూరు జూలై 14 ప్రభాతవార్త** పర్యావరణం ఆధ్యాత్మికం కోసం పాటుపడే మానవ జన్మలో కొందరే ఉంటారు మరికొందరు సమాజం కోసం పాటుపడి ఆ నాయకుడు అందరివాడు అంటూ ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలకు ఆదర్శంగా నిలిచాడు సమాజం మనుషులలో లేకపోయినా ఆయన జ్ఞాపకాలు అలాగే నిలిచిపోయాయి పర్యావరణానికి కాపాడుకునే విధంగా రాజకీయాలతో పచ్చని మొక్కలకు ఊపిరి పోశారు ఆత్మకూరు పట్టణానికి చెందిన .... మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కూరపాటి పాండురంగ చౌదరి ఈ పేరు వినగానే నిరుపేదలకు ఎనలేని అభిమానం గుర్తుకొస్తుంది మరికొందరు రాజకీయ నాయకులకు అండగా ఉండి చక్రం తిప్పిన మహానేత గుర్తింపు తెచ్చుకున్నారు ఆయన జ్ఞాపకాలు నేటికీ ఆత్మకూరు ప్రజల్లో గుర్తుండి పోయేలా సేవా నాయకుడిగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది ఆ నాయకుడు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టినప్పుడు రైతుల శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు పర్యావరణ పరిరక్షణ కోసం వేలాది మొక్కలు నాటిన ఘనత ఆయనకే దక్కింది అని చెప్పవచ్చు పదిమంది చల్లగా ఉండాలని ఆశపడి నాయకుడు సొంత ఖర్చులతో పర్యావరణం ప్రేమతో పదిమందికి నీడను ఇస్తుందని ఆశతో ఆ నాయకుడు పదవిలో ఉన్న లేకపోయినా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఉంటూ పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆయన చేసిన జ్ఞాపకాలు నేటికీ ప్రజల ముంగిట కనబడుతూనే ఉన్నాయి తాసిల్దార్ కార్యాలయంలో అరుగు కట్టించడం కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుదారులు అధికారుల కోసం గంటల తరబడి వేచి చూడడం ఇష్టం లేక సొంత ఖర్చులతో అరుగులు కట్టించారు ఆహ్లాదకరమైన వాతావరణం ఇస్తున్నా మార్కెట్ యాడ్ ఆవరణంలో పచ్చని వెదురు అరుగు కట్టించిన జ్ఞాపకాలు రైతన్నలకు దర్శనం ఇస్తున్నాయి

**ఇదే తరహా లో తండ్రిని మించిన తనయుడు కూరపాటి విజయ్ చౌదరి 16వ వార్డు కౌన్సిలర్...**



తండ్రిని మించిన అభిమానాన్ని సంపాదించుకునేందుకు సేవ అనే మాటతో ప్రజల్లో నేటికి అదే తరహాలో నేటి యువతరానికి ఆదర్శంగా ఉంటూ రాజకీయాలలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు ఉండాలని లక్ష్యంతో ఆత్మకూరు 16 వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కురుపాటి విజయ్ చౌదరి ముందుకు వెళ్తున్నారు తండ్రి ఆశయం కోసం పాటుపడుతూ మరోవైపు నిరుపేద



కుటుంబాలకు జీవన ఉపాధి కల్పిస్తూ తండ్రిని మించిన తనయుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు ప్రస్తుతం ఆత్మకూరు మున్సిపల్ వార్డు కౌన్సిలర్ గా ప్రజలు చూపిన అభిమానం అంతా ఇంతా లేదని చెప్పవచ్చు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాండురంగ చౌదరి ఎవరు ఊహించని విధంగా ఆయన మృతి చెందిన సంఘటన అనుచరవర్గం అభిమానులు నిరుపేదలు నేటికీ జీర్ణించుకోలేక పోతున్నారు నేటితో నాలుగు సంవత్సరాలు మృతి చెంది పూర్తి కావస్తున్నప్పటికీ ప్రజల్లో అదే అభిమానం అవే మాటలు ఆయన జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయి ఆత్మకూరు పట్టణంలో పర్యావరణాన్ని ప్రేమించండి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి అందరివాడు గా ఉంటూ సమాజానికి ఆదర్శంగా నిలిచిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పాండురంగ చౌదరి అని చెప్పవచ్చు

## ఆగస్టు 31కి..రీ సర్వే పూర్తి చేయాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** సిబ్బందిని కేటాయించుకుని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించినారు.జగనన్న సురక్ష సేవలు చేయడంలో జిల్లా వెనుకబడి ఉన్న విషయము తెలుపుతూ పెండింగ్ లో ఉన్న మండలాల తహసిల్దార్లు త్వరగా పూర్తిచేసి జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలన్నారు. జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న కార్యక్రమమని అందులో అర్జీలు రీఓపెన్ అవుతున్నాయనీ వాటిని వెంటనే తగ్గించాలని, 15 రోజుల క్రితం ఎండార్స్ మెంట్ చేసిన అర్జీలను పరిశీలించి అర్జీదారుల ను కార్యాలయంకు పిలిపించుకొని వారి సమస్యకు పరిష్కారం వివరిస్తూ వారికి సంతృప్తికరంగా సమాధానం ఇచ్చి సమాధానం మీద సంతకం చేయించుకుని వారిని సంతోష పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నాణ్యతతో కూడిన సమస్యలను పరిష్కరించని వారిపై చర్యలు తీసుకుంటాను అని కలెక్టర్ తెలిపారు. ఓటర్ నమోదులో భాగంగా ఫామ్-6 అప్లికేషన్ను జాగ్రత్తగా తనిఖీ చేసి ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తప్పులు చేయకుండా ఓటరు నమోదు కాని తీసివేయడానికి రికార్డ్ పొందుపరచుకొని బి ఎల్ ఓ లు జాగ్రత్తగా చేయాలి. త్వరలో ఈ ఆర్ ఓ లు, ఏఈఆర్ఓలు వీలైతే బిఎల్ఓ లతో నియోజకవర్గాల వారీగా సమావేశాలు నిర్వహించి అవసరమైన శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఓటర్లు నమోదు కానీ తీసివేయడంలో కానీ రికార్డు లేకుండా చేసినట్లయితే ఎంత పెద్ద స్థాయి వారైనా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.గ్రామాలలో ఎస్సి వారికి స్మశానాలకు కావలసిన స్థలము త్వరగా కేటాయించాలని అందులో గ్రామస్తులు , రైతులు అందరూ ఒప్పుకొన్న తరువాత భూ కేటాయింపులు చేయాలని ఆర్డీవోలకు , తహసిల్దార్లకు సూచించారు.రైల్వేలకు ,నేషనల్ హైవే లకు, గాజులదిన్నె ప్రాజెక్టు, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ , గ్రీన్ కో ,ఏపీ ఐ సి , డిజిటల్ లైబ్రరీ , బఫర్ గౌడ్స్ , సబ్ స్టేషన్స్, ఏపీ ఫైబర్ నెట్ , బిఎస్ఎన్ఎల్ మరియు నేరనాకి, పెద్ద తుంబలం లో టూరిజం వారికి కావలసిన ప్రభుత్వ భూములు సేకరించి త్వరగా వారి స్వాధీనం చేయాలని కలెక్టర్ గారు అదేశించారు.సమావేశంలో బిల్లా రెవెన్యూ అధికారి , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ,జిల్లా పంచాయతీ అధికారి, ఏడి సర్వే అండ్ రికార్డ్స్, హౌసింగ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్దే ధ్యేయంగా వైసీపీ ప్రభుత్వం

**- రూ.65 లక్షలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే శిల్పా**

**నంద్యాల, జూలై 14, ప్రభాతవార్త:** రైతు ప్రభుత్వంగా పేద ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి అనే నినాదంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి నిరంతరం కృషిచేస్తున్నారని రాబోయే ఎన్నికల్లో తిరిగి వైయస్ఆర్‌సీపీ అధికారంలోకి రావడం తథ్యమని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గోస్పాడు మండలం జూలేపల్లె గ్రామంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి అధ్వర్ యంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. రూ.40 లక్షలతో ఓ నూతన సచివాలయం,రూ.25 లక్షలతో నాలుగు సిసి రోడ్లను నిర్మించారు. వీటిని గ్రామ పెద్దలు పార్థసారధిరెడ్డి, ఎంపీపీ అర్థర్ సైమన్, విద్యుత్‌బోర్డు డైరెక్టరు శశికళారెడ్డితో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఓట్ల కోసం తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధిని మరిచిపోయారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రతిగ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, అర్బన్ హెల్త్‌సెంటర్లతో పాటు అన్ని సౌకర్యాలు ప్రజల ముంగిటకు తెచ్చారన్నారు. గ్రామంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు గుర్తించి సిసి రోడ్లు, డ్రైనేజిలు నిర్మిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అన్నారు. అవినీతికి అస్కారం లేకుండా నేరుగా సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రిదే అన్నారు. సమావేశంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## కౌలురైతు కార్డులు అందించాలి

**ఆదోని రూరల్,జూలై 14,ప్రభాతవార్త**

అర్హులైన కౌలురైతులకు కౌలురైతు కార్డులు అందించాలని ఏడిఎ గిరీష్,ఏఓ అశోక్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం స్థానిక ఏడిఎ కార్యాలయం నందు వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు రైతుభరోసా కేంద్రంలో అందుబాటులో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అలాగే పంట నమోదు కూడా పక్కాగా నమోదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు హాజరయ్యారు.

## వర్షపునీరే కాకుండ తాగునీటిని అందించండి

**ఆస్పరి,జూలై 14,ప్రభాతవార్త :** జొహరాపురం గ్రామానికి వర్షపునీరే కాకుండ తాగునీరును సక్రమంగా అందించాలని సిపిఎం మండల కార్యదర్శి హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని జొహరాపురం, శంకరబండ,హలిగేర,కారుమంచి గ్రామాలను సిపిఎం నాయకులు సందర్శించి ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆ సమస్యలను ఆయా గ్రామాల్లో ప్రజలతో కలిసి సచివాలయ కార్యదర్శులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జొహరాపురం గ్రామంలో గత 60సం॥ల నుండి వక్కరేనిలో ఉండే వర్షపునీరు తాగి జీవనం సాగిస్తున్నా ప్రభుత్వాలు,పాలకులు మారుతున్నప్పటికీ తాగునీరు సక్రమంగా అందించడం లేదని ఆరోపించారు. మన మంత్రి జయరాం ఎన్నికల ముందు హంద్రీనీవా ద్వారా జొహరాపురంలో రిజర్వాయర్ నిర్మించి ఆస్పరి మండలంలో తాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపుతానని చెప్పి నాలుగేళ్ల పదవీకాలం పూర్తి కావస్తున్నా ఇచ్చిన హామీ అమలు చేయలేదన్నారు. వెంటనే జొహరాపురంలో తాగునీటి కోసం నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో దోమల భాద ప్రజలకు ఎక్కువగా ఉందని బ్లీచింగ్ పౌడర్ వేసి దోమలను నివారించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రంగస్వామి, రామాంజనేయులు, మాణిక్యప్ప, రంగప్ప,నాగయ్య,భక్తవత్సల నాయుడు, రంగస్వామి, శివ,దస్తగిరి,నరేంద్ర,సురేంద్ర,బాల చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాల ఆందోళనలు

**ఆదోని రూరల్,జూలై 14,ప్రభాతవార్త :** మండలంలోని పెద్దతుంబళం, పెద్దహరివాణం,బల్లెకల్,గణేకల్ గ్రామాల్లో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయాల ముందు ఆందోళనలు చేపట్టారు. పెద్దతుంబళంలో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు వీరారెడ్డి,డి రామాంజనేయులు,బల్లెకల్లులో మండల కమిటీ సభ్యులు జె రామాంజనేయులు,పెద్దహరివాణంలో మండల నాయకులు తిక్కప్పలు ఈ ఆందోళనలకు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని అలాగే ఆ గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెద్దతుంబళం,బల్లెకల్ గ్రామాల్లో వీధుల్లో ఇళ్ల మీద వెళ్లిన విద్యుత్ తీగలను,ట్రాన్స్‌ఫార్మర్లను మార్చాలన్నారు. గణేకల్ గ్రామంలో స్మశన వాటికకు వెళ్లాలంటే రైల్వే ట్రాక్ దాటాలని దీంతో అనేక ప్రమాదాలు సంభవించే పరిస్థితి ఉందని,జగనన్న కాలనీకి వెళ్లే దగ్గర వాగు మీద రెండు బ్రిడ్జిలు నిర్మాణం చేపట్టాలన్నారు. ముఖ్యంగా పెద్దహరివాణంలో తాగునీటి సమస్య ఉందని ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు,హనుమంతరెడ్డి,లక్ష్మన్న,పెద్దతుంబళం,గణేకల్లు,పెద్దహరివాణం గ్రామాల శాఖ కార్యదర్శులు ముత్తన్న,విరుపాక్షి,అబ్బాస్,కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సంక్షేమ పథకాల లబ్ది..

**- ఇంటి ముంగిటికే అన్ని సర్టిఫికేట్లు: మురళీమోహన్‌రెడ్డి..**

**కోసిగి, జూలై 14, ప్రభాతవార్త :** అర్హులందరికి జగనన్న సురక్షతో సంక్షేమ పథకాల లబ్ది చేకూరుతుందని వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి అన్నారు.. శుక్రవారం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన కోసిగిలోని 5వ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి ముంగిటికే పైసా ఖర్చు లేకుండా ఏ సర్టిఫికేట్లు కావాలన్నా అందజేస్తామన్నారు.. తమ ప్రభుత్వం దళితులకు, బీసీలకు అండగా నిలిచి వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు.. పేదల అభ్యున్నతికి పాటుపడుతూ వారి కోసమే ఆలోచన చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నాడన్నారు. ఇందుకు కృషి చేస్తున్న మంత్రాలయం ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి మండల అభివృద్ధి కోసం ఎంతో ప్రయాసపడుతున్నాడని, వచ్చే ఎన్నికల్లో బాలనాగిరెడ్డినే గెలిపించాలని కోరారు. మొత్తం 625 మందికి ఆదాయ, కుల సర్టిఫికేట్లు కావాల్సి ఉండగా అందులో కొంత మందికి మాత్రం ప్రస్తుతం ఇవ్వడం జరుగుతుందన్నారు. వీటిలో ఎక్కువగా 15 మందికి రైస్ కార్డులు అందజేస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లవకుశ ఈరన్న, సింగల్‌విండో అధ్యక్షులు మఠం మహంతేష్‌స్వామి, సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్ బోర్డు సభ్యులు బుల్లి నరసింహులు, బుడగజంగం అయ్యప్ప, వాలంటరీలు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీలు, తదితరులు పాల్గొన్నారు..

## వేదావతి ప్రాజెక్టు పనులను వెంటనే పున:ప్రారంభించాలి

**- సిపిఐ ఆధ్వర్యంలో మొదలైన పాదయాత్ర**

**హొళగుంద,జూలై 14,ప్రభాతవార్త :** వేదావతి ప్రాజెక్టు పనులను వెంటనే పున:ప్రారంభించాలని సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గిడ్డయ్య అన్నారు. ఎల్లార్తి గ్రామం నుండి హొళగుంద వరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం పాదయాత్ర మొదలైంది. ఈ పాదయాత్రను జిల్లా ప్రధాన కార్యదర్శి గిడ్డయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల సహాయ కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గిడ్డయ్య మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలని, భూములు కోల్పోయిన రైతులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం మెరుగైన నష్టపరిహారం ఇవ్వాలని,నిలిచిపోయిన పనులను ప్రారంభించాలని,ఆలూరు నియోజకవర్గంలో సాగు,తాగునీరు ఇవ్వాలని,ప్రాజెక్టు పరిధిలోకి ఆస్పరి మండలాన్ని చేర్చాలని కోరుతూ పాదయాత్ర చేపట్టడం జరిగిందన్నారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే వేదావతి ప్రాజెక్టు నిర్మాణమే ఏకైక శరణ్యం అని నిర్మాణ పనులు త్వరగా పూర్తయితే ఆలూరు,చిప్పగిరి, హాలహర్వి,హొళగుంద మండలాల్లో 80వేల ఎకరాలకు సాగునీరు,253గ్రామాలకు తాగునీరు అందించవచ్చని నిపుణులు రూపకల్పన చేశారన్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1942కోట్ల అంచనాతో ప్రాజెక్టు పూర్తి చేయడానికి టెండర్లు పిలిచారని ఈ నాలుగేళ్లలో కాంట్రాక్టర్ రూ.120కోట్లు విలువ చేసే పైప్‌లైన్ పనులు చేశారని కానీ కేవలం రూ.16కోట్లు మాత్రమే ప్రభుత్వం బిల్లులు చెల్లించడంతో అర్థాంతరంగా పనులు చేసి కాంట్రాక్టు వెళ్లిపోయాడని దీంతో నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం శ్రద్ద చూపకపోవడంతో ప్రాజెక్టు నిర్మాణం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని,ఆస్పరి మండలాన్ని ప్రాజెక్టు పరిధిలో చేర్చాలన్నారు. లేనిపక్షంలో పనులు ప్రారంబించేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శులు పెద్దహ్యాట మారెప్ప,రంగన్న,జిల్లా కౌలురైతు సంఘం కార్యదర్శి తిమ్మయ్య,సిపిఐ జిల్లా సమితి సభ్యుడు భూపేష్,తాలుక రైతుసంఘం అధ్యక్షుడు నాగేంద్ర,సిపిఐ ఆలూరు మండల కార్యదర్శి రామాంజి, ఆస్పరి మండల కార్యదర్శి విరుపాక్షి,ఆలూరు మండల రైతుసంఘం నాయకుడు హోతూరప్ప,ఆలూరు ఏఐటియుసి తాలుక కార్యదర్శి శివ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి సభ్యుడు శ్రీరంగ,రైతుసంఘం నాయకులు కృష్ణ,ఆలూరు,హొళగుంద,ఆస్పరి, దేవనకొండ మండలాల సిపిఐ మండల నాయకులు వెంకన్న,యూసుఫ్,నూర్‌భాషా,హినహిత్ తదితరులు పాల్గొన్నారు.

## వేలాపాల లేని విద్యుత్ కోతలు..

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు - స్పందించని విద్యుత్ శాఖ అధికారులు**

**మద్దికెర,జూలై 14,ప్రభాతవార్త :** అసలే వేసవికాలం..ఆపై ఎండ వేడిమికి ఉక్కిరిబిక్కిరవుతున్న ప్రజలు..మరొక వైపు సమయపాలన లేకుండ విధిస్తున్న కరెంటు కోతలు..దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరెంటు ఎప్పుడొస్తుందా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి. కనీసం విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసినా స్పందించని వైనం. దీంతో విద్యుత్ శాఖ అధికారుల తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రమైన మద్దికెరలో విద్యుత్ కోతలు వేలాపాల లేకుండ విధిస్తున్నారు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎండవేడిమికి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తుండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో..కూడా తెలియని పరిస్థితి నెలకొంది. విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి అడిగినా సక్రమంగా స్పందించడం లేదు. అరగంటకు వస్తాదని..గంటకు వస్తాదని.. చెబుతూ ఫోన్ పెట్టేస్తున్నారని దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. అసలు ఎందుకు సమయపాలన లేకుండ విద్యుత్ కోతలు విధిస్తున్నారు. రాత్రి,పగలు అనే తేడా లేకుండ కరెంటు ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో..కూడా తెలియడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు సమయపాలన లేకుండా విధిస్తున్న విద్యుత్ కోతలపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రికగ్నిషన్,పర్మిషన్ లేదు..వేలల్లో ఫీజులు వసూలు..!

**ఆదోని రూరల్,జూలై 14,ప్రభాతవార్త**

ప్రైవేటు పాఠశాలలకు ఎటువంటి గుర్తింపు కానీ..రికగ్నిషన్ కానీ..పర్మిషన్ కానీ..లేదు కానీ ఫీజులు మాత్రం వేళల్లో వసూలు చేస్తున్నారని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్,జిల్లా కన్వినర్ ఉదయ్‌లు మండిపడ్డారు. డిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిపిటి,డిఈఓ కార్యాలయంలో ఇంచార్ జ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడ్యుస్పేస్ స్కూల్ కౌతాళం మండలంలో నర్సరీ ఫీజు దాదాపు రూ.20వేల వరకు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఎటువంటి గుర్తింపు కానీ..రికగ్నిషన్ కానీ..పర్మిషన్ కానీ..లేదు కానీ ఫీజులు మాత్రం వేళల్లో వసూలు చేస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్‌పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. పర్మిషన్ లేని స్కూళ్లు నడుపుతున్న మేనేజ్‌మెంట్‌పై విద్యాధికారులు చూసిచూడనట్లుగా ఉండడంతో రోజుకో ప్రైవేటు స్కూల్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయన్నారు. ఇలాంటి పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు స్పందించిన ఇంచార్జ్ విద్యాధికారి చంద్ర పర్మిషన్ లేకుండ అధిక ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేష్,మండల అధ్యక్షులు హరికృష్ణ,విజయ్,విష్ణు తదితరులున్నారు.

## అమీలియో హాస్పిటల్ కృషి అభినందనీయం

**సు ంకేశ్వరి(మంత్రాలయం),జూలై 14,ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసేవలు అ ందించడంలో కర్నూలు అమీలియో హాసి ్పటల్ యాజమాన్యంకృషి అభినందనీయమని వైసిపి సీనియర్ నాయకులు వై.సీతారామిరెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని సుంకేశ్వరి గ్రామంలో అమీలియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి సీతారామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతిఒక్కరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న షుగర్,బిపి తదితర వ్యాధులు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన మందులను పంపిణీ చేశారు.కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి,సర్పంచ్ ముక్కరన్న, రాఘవేంద్రాచారి, రిటైర్డ్ తహశిల్దార్ వర్మ,తహశిల్దార్ చంద్రశేఖర్,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఆనందు,ఎస్ఐ కిరణ్‌బాబు డాక్టర్లు యశోద,మురళి,రఘు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మదర్ మోడల్ స్కూల్ విద్యార్థి

**అవుకు,జూలై14,ప్రభాతవార్త:**

అవుకు పట్టణంలోని మదర్ మోడల్ స్కూల్‌లో 10వ తరగతి పూరి చేసుకున్న ఎస్.కె.షబానా నూజువీడు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు మదర్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు తెలియజేశారు.ఎస్.కె.షబానా 10వ తరగతిలో 582 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో మరియు అవుకు మండలంలో 3వ స్థానంలో నిలిచిందని తెలిపారు.ఎస్.కె.షబానా ట్రిపుల్ ఐటీకి ఎంపిక కావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

## గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

**దేవనకొండ,జూలై 14,ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం,అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారని వాటి పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్,మండల నాయకులు సూరి సంజన,అశోక్,శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని పొట్లపాడు, కోటకొండ కప్పట్రాళ్ల,తెర్నేకల్, కుంకనూరు గ్రామ సచివాలయాల ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సచివాలయాల కార్యదర్శులకు వినతిపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తాగునీరు,డ్రైనేజీలు అస్థవ్యస్థంగా ఉన్నాయని,హంద్రీనీవా పంటకాలువ నిర్మాణం,కరివేముల,తెర్నేకల్ మధ్య హంద్రీనీవా కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల లింకు రోడ్ల నిర్మాణం అధ్వాన్నంగా ఉందని గ్రామీణ ప్రాంతాల లింకురోడ్డులు పునఃనిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు యూసుఫ్‌భాష, బజారి,గాజుల శ్రీనివాసులు,ఓంకార్, అనిల్,సుభాన్, మహబూబ్‌భాషా, నాగరాజు, ఈరన్న, చంద్రశేఖర్,మహేంద్ర,శీను,గిడ్డయ్య,లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేదావతి రిజర్వాయర్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**ఆలూరు,జూలై 14,ప్రభాతవార్త**

వేదావతి రిజర్వాయర్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పిఎస్ రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని జ్యోతిబసు భవనంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ కెపి నారాయణస్వామి అధ్యక్షతన అఖీలపక్ష పార్టీలు,ప్రజా సంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రాదాకృష్ణ మాట్లాడుతూ ఆలూరు మండలం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా సాగు,తాగునీటికి నోచుకోకుండ ప్రకృతి నిరాదారణకు,పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూ అభివృద్ధికి ఆమడదూరంగా ఉందన్నారు. సాగునీరు, పారిశ్రామిక రంగం,విద్యలో వెనుకబాటుతనంతో ఉందన్నారు. సహజ వనరులు ఎన్ని ఉన్నా పాలకుల నిర్లక్ష్యం వల్ల అభివృద్ధిలో మనం అట్టడుగున ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నిద్రపోతున్న పాలకులను తట్టిలేపి సాగు,తాగునీటిలో మన న్యాయమైన వాటా రాబట్టుకునేందుకు,ఆలూరు మండల సమగ్ర అభివృద్ధి కొరకు సిపిఎం మండల కమిటీ జూలై 16 నుండి 19వ తేదీ వరకు జీపు జాత ప్రచార క్యాంపియన్ నిర్వహిస్తుందన్నారు. అదేవిధంగా జూలై 26నుండి 31వ తేదీ వరకు వందలాది మందితో మహా పాదయాత్ర చేసి జూలై 31న జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు వేలాది మందితో మహాధర్నా కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. జీపుజాత, మహా పాదయాత్రకు ప్రజలు అన్నిరకాల సహాయ,సహకారాలు అందించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఈ ఉద్యమంలో భాగస్వాములవ్వాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది, ఎమ్మార్పీఎస్ తాలుక అధ్యక్షులు కత్తి రామాంజనేయులు,సిపిఎం మండల కార్యదర్శి షాకీర్,తెదేపా మండల యువ నాయకులు రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఆలూరు మండలంలో శాశ్వత కరువు నివారణ జరగాలంటే వేదావతి,నగరడోన రిజర్వాయర్ల నిర్మాణం వెంటనే పూర్తి చేయాలన్నారు. ఆలూరు మండల సమగ్ర అభివృద్ధి కోసం,డిమాండ్ల పరిష్కారం కోసం ప్రతిఒక్కరు చేయిచేయి కలుపుదాం..పోరాడి సాదిద్దాం..ఆలూరు మండల అభివృద్ధి బాటలో నడిపిద్దామన్నారు. ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిని 50పడకల ఆసుపత్రిగా మార్చాలని,ఆసుపత్రిలో సిబ్బంది,మందుల కొరత తీర్చి అన్నిరకాల వ్యాధులకు సంబంధించిన స్కానింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంతభవనం నిర్మించి అదనపు కోర్సులు ప్రవేశపెట్టాలన్నారు. హత్తిబెళగల్,ఎ గోనెహాల్,ఎం కొట్టాల నుండి హోసూరు వరకు తారురోడ్డు వేయాలని,కురువల్లి,ఆలూరు చెరువులను ఎస్ఎస్‌ట్యాంకుగా మార్చి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. సిద్దేశ్వర కాలనీలో కొట్టాలు వేసుకున్న వారికి పట్టాలివ్వాలని,మార్కెట్‌యార్డులో రైతులు పంటను అమ్ముకునే విధంగా మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని,మండల కేంద్రంలో గిడ్డంగులు ఏర్పాటు చేయాలని,ఆలూరు నుండి గుంతకల్‌కు వెళ్లే మార్గంలో మధ్యన ఉన్న కల్లేవంక మీద బ్రిడ్జిని నిర్మించి ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం కార్యదర్శి కృష్ణ, వెంకటేష్,నాగరాజు, కార్యదర్శి ఈరన్న,నాగరాజు,మైనా,గోవర్ధన్,ఈరన్న తదితరులున్నారు.

## మాదిగలు పోరాటానికి సిద్ధం కావాలి

**ఆస్పరి,జూలై 14,ప్రభాతవార్త**

ఎస్‌సి వర్గీకరణ సాధన కోసం ఏపిలోని మాదిగలు మరో పోరాటానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వెంకటేశ్వర్లు మాదిగ,ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు/రాష్ట్ర కోకన్వీనర్ శ్రీరాములు మాదిగలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్‌లో ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తల సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పి పులికొండ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహించామన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఏపిలోని ఉషామెహ్రా కమీషన్ నివేదిక ఆధారంగా ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టకుంటే మాదిగ కులాలకు న్యాయం కోసం మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

**మండల నూతన కమిటీ ఎన్నిక :** ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా తొగలగల్లు సుదర్శన్ మాదిగ,గౌరవ అధ్యక్షులుగా వలగొండ పరుశురాం,ప్రధాన కార్యదర్శిగా బిణిగేరి రంగస్వామితో పాటు 21మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మారెళ్ల చిన్న అంజి మాదిగ,జిల్లా నాయకులు నెట్టెకల్లు మాదిగ,శేఖర్ మాదిగ,బాలరాజు మాదిగ,పులికొండ మాదిగ,రాజు మాదిగ,సుధా మాదిగ,ఉల్లెప్ప మాదిగ,క్రిష్ణపరంధామ మాదిగ,ఆనందు మాదిగ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శిల్పాకు కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

**వెలుగోడు,జూలై 14,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గట్టు తాండ గ్రామంలోని గిరిజనులు తమ ఆవులను అడవి ప్రాంతంలోకి రాకూడదని ఫారెస్టు అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ గిరిజనులు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి దృష్టికి తీసుకెళ్ళి తమ పశువులు కొన్ని ఏళ్ళుగా అడవి ప్రాంతంలో మేయడం జరుగుతున్నాయని, కేవలం ఆవుల మీద ఆధారపడి జీవిస్తున్నామని, ఫారెస్టు అధికారులు అభ్యంతరం చెప్పడంతో ఆవులు గడ్డి లేక అల్లాడిపోతున్నాయని తమకు న్యాయం చేయాలని వెంటనే ఫారెస్టు అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే ఫారెస్టు అధికారులతో మాట్లాడి గిరిజనులు తమ ఆవులను మేపుకోవడానికి అనుమతి ఇవ్వాలని ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని అధికారులను ఆదేశించినట్లుగా వారు తెలిపారు. ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకున్నందుకు గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, వైకాపా నాయకులు రాంమోహన్‌రెడ్డి, వైస్ ఎం.పి.పి. శంకర్‌నాయక్,సుకృనాయక్, తెలుగు వెంకటరమణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెర్నేకల్‌లో డెంగ్యూ మాసోత్సవంపై ర్యాలీ

**దేవనకొండ,జూలై 14,ప్రభాతవార్త**

మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే సందర్భంగా డెంగ్యూ మాసోత్స వం సందర్భంగా హైస్కూల్ విద్యార్థులతో మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమలు వ్యాప్తి చెందకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం తేరుబజారు నందు మానవహారం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుణ్‌కుమార్,హెల్త్ ఎడ్యుకేటర్ ఈశ్వరయ్య, సూపర్‌వైజర్ శ్రీధర్,ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి,ఆశాలు పాల్గొన్నారు.

## ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలి

**హొళగుంద,జూలై 14,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన హొళగుందలోని ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్, ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ మండల కేంద్రమైన హొళగుందలో ఎస్‌సి హాస్టల్ మూతబడిందని హాస్టల్ సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హాస్టల్ లేకపోవడం వలన పిల్లలు ఇంటి వద్దనే ఉండాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ఎస్‌సి హాస్టల్‌ను తెరిచి విద్యార్థులకు చదువుకునే అవకాశం కల్పించాలన్నారు. కావున విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మూతబడిన ఎస్‌సి హాస్టల్‌ను పున:ప్రారంభించేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నహ్యాట ప్రకాష్,ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం

**మద్దికెర,జూలై 14,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన మద్దికెరలోని వ్యవసాయ కార్యాలయం నందు శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయాధికారి రవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సాగు పంటలలో తప్పనిసరిగా ప్రతి రైతు జాగ్రత్తలు పాటించి రైతుభరోసా సిబ్బంది సలహాలు, సూచనలు తీసుకోవాలన్నారు. అలాగే కౌలు రైతు కార్డు దారులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సీడీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువులకి సబ్సీడీ కింద దానా కూడా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులకు పలు సూచనలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భోజరాజు,రైతు భరోసా సిబ్బంది ఆనంద్,జాకీర్, రాణి,సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను ఉచితంగా పొందండి

**మాధవరం(మంత్రాలయం),జూలై 14,ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రజలకు అందించే సేవలను ఉచితంగా పొందవచ ్చని వైసిపి మండల ఇ ంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని మాధవరం,ఎం.తాండ గ్రామాల్లో నిర్వహించిన జగనన ్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పదకొండు రకాల సేవలను ఈ కార్యక్రమంలో ఉచితంగా పొందవచ్చని తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలన్నారు.ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డితో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు. అనంతరం ధృవపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ చంద్రశేఖర్, రాఘవేంద్రాచారి,ఎంపిడిఓ మణిమంజరి,సర్పంచ్ ఇందిరమ్మ,ఈరన్న,మైత్రి జగన్నాథ్, నారాయణ నాయక్,వ్యవసాయాధికారి గణేష్,ఏపిఎం జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాలను అధిక ధరలకు అమ్మితే చర్యలు-ఏఓ అక్బర్‌బాష



**వెల్దుర్తి, జూలై14, ప్రభాతవార్త :** విత్తనాలను ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష తెలిపారు. వెల్దుర్తి పట్టణంలోని బాలాజీ సీడ్స్, ఫెస్టీసైడ్స్ దుకాణాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు రిజిష్టర్లు, బిల్ బుక్స్, స్టాక్‌బోర్డును ఏఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ త్రప్తి యుస్7067, ఆవని ఆముదం. నిర్మల్ 900 రకాల విత్తనాలు కొన్న రైతులతో మాట్లాడుతూ ఎంత ధరకు కొన్నారో అడిగి తెలుసుకున్నారు. ఎంఆర్‌పి ధర కన్న అధికంగా కొనవద్దని అక్కడ ఉన్న రైతులకు ఏఓ సూచించారు. మీరు విత్తనాలు కొనే సమయంలో లాట్‌నెంబర్, ఇతర సమాచారం ఉండే బిల్లును వేయించుకొని తీసుకుపోవాలన్నారు. అనుమతులు లేని విత్తనాలను దుకాణదారులు రైతులకు అమ్మితే విత్తనచట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

# మహాశక్తికి నంద్యాల నుంచి తరలివెళ్లిన టిడిపి మహిళా నాయకులు



**నంద్యాల విద్య, జూలై 14, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంలో భాగంగా విజయవాడలో టిడిపి అధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమానికి నంద్యాల నుంచి మహిళా నాయకులు తరలివెళ్లారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్వర్యంలో నిర్వహిసు_్తన్నమహాశక్తి కార్యక్రమానికి నంద్యాల నుంచి మహిళా నాయకులు కౌన్సిలర్లు జైనాబీ, శ్రీదేవి, విజయగౌరి, నసిరున్నిసా బేగంతో పాటు వందలాది మంది మహిళా కార్యకర్తలు కార్యక్రమానికి తరలివెళ్లారు. భవిష్యత్తు గ్యారెంటీ పథకం మేనిఫెస్టోలో మహాశక్తి పథకానికి తల్లికి వందనం పేరుతో ఇంటిలో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి ఒక్కొక్కరికి ఏడాది రూ.20 వేల ప్రకారం ఇచ్చేందుకు, అడబిడ్డ నిధి నుంచి 18 సంవత ్సరాలు నిండిన ప్రతి స్త్రీకి నెలకు రూ.1500 ప్రకారం ఇచ్చేందుకు దీపం పేరుతో ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు ఇచే ్చందుకు మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఏర్పాటు చేసేందుకు మహాశక్తి పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. శుక్రవారం మహాశక్తి ప్రొగ్రామ్ అవిష్కరణ సందర్భంగా నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి అదేశాల మేరకు నంద్యాల పట్టణానికి చెందిన టిడిపి మహిళా కార్యకర్తలు వేలాది మందిగా తరలివెళ్లారు. మహిళా కౌన్సిలర్లు_ మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకంలో భాగంగా పేద ప్రజలకు ఇస్తున్న భరోసాతో ప్రతి రైతులకు, విద్యార్థులకు, వృద్దులకు, మహిళలకు పూర్ టూ రిచ్ కార్యక్రమాలు పేదవాడికి భవిష్యత్తుకు ఆనందాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.

# పిచికారి మందు ప్రమాదవశాత్తు నోట్లో పడి రైతు మృతి

**వెల్దుర్తి, జూలై14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెర్లకొత్తూరు గ్రామాని కి చెందిన రైతు పోలుదాసు గోర ంట్ల(53)పత్తిపంటకు పిచికారి మందును పిచికారి చేస్తూ ప్రమాదవశాత్తు గాలికి నోట్లో, ముక్కులోకి పోయి మృతిచెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబసభ్యుల వివరాల మేరకు పోలుదాసు గోరంట్లకు ఒక ఎకరా పొలం ఉంది. భార్య పోలుదాసు లక్ష్మీదేవి, పెద్దకుమారుడు చంద్రశేఖర్ ఇంజనీరింగ్ పూర్తిచేసుకొని గ్రామంలోనే తల్లితండ్రుల వెంట పొలానికి వెళ్లి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఇక చిన్న కుమారుడు మధు డోన్‌లో మెకానిక్‌గా పనిచేసుకుంటున్నాడు. అయితే తమ కున్న ఎకరా పొలంతో పాటు మరో 2 ఎకరాలు గ్రామానికి చెందిన కమ్మ కందుకూరి మురళి అనే రైతు వద్ద కౌలుకు తీసుకొని పత్తిపంటను సాగుచేస్తున్నాము. తను, తన భర్త, పెద్దకుమారుడు పొలానికి వెళ్లి పనులు చేసుకుంటుండగా తన భర్త గోరంట్ల పత్తిపంటకు పురుగుల మందు పిచికారి చేస్తున్న సమయంలో నోట్లో, ముక్కులోకి ప్రమాదవశాత్తు_ పడింది. అది గమనించక అందరు ఇంటికి వచ్చేశారు. ఇంట్లోకి వెళ్లకుండా గోరంట్ల మాత్రం తనకు వికారంగా ఉందని గాలికి పురుగుల పిచికారి మందు తన నోట్లోకి ,ముక్కులోకి వెళ్లిందని చెప్పాడు. దీంతో గోరంట్లను డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకొని పోగా అప్పటికే వైద్యులు చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ సంఘటనపై మృతుని భార్య పోలుదాసు లక్ష్మీదేవి శుక్రవారం వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రజకులకు రాజ్యాంగంలో హక్కులు కల్పించాలి - ఎస్సీలుగా గుర్తించాలి

**నంద్యాల విద్య, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రజకులకు డా. బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రాజ్యాంగ హక్కులు కల్పించాలని ఏపీ రజక ఎస్సీ సాధన చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు నందవరం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. నంద్యాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీనివాసులు కొన్ని వందల మంది రజకులతో కలిసి నారా లోకేష్‌ను కలిసి ఈ వినతి పత్రాన్ని అందజేశారు. నందా ్యల్లో మాట్లాడుతూ ఏపీలో రజకులకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో రాజకీయంగా హక్కులు కల్పించాలన్నారు. రజక సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు తీరని ద్రోహం చేస్తున్నాయని అందోళన వ్యక్తం చేశారు. జిల్లా పరిధిలోని కరిమద్దెల, నట్ల కొత్తూరు గ్రామాల్లో రజకులపై దాడులు, గ్రామ బహిష్కరణలు చేసినప్పుడు పాలకులు చోద్యం చుస్తున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో వివిధ పార్టీలు ఎన్నికల్లో ఓట్ల కోసం గాలం వేసి మాయమాటలు చెప్పి ఓట్లు దండుకుంటున్నారని అనంతరం పట్టించుకోవడం లేదని అరోపించారు. తెలుగుదేశం పార్టీఅధికారంలోకి వచ్చిన తరువాత అయిన విద్యా ఉద్యోగ, రాజకీయ ఆర్థిక రంగాల్లో రజకులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కిరణ్‌కుమార్, రత్నమయ్య, అంజనేయులు, శ్రీనివాసులు, కొత్తపల్లె నారాయణ, పుల్లయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# జీఓనంబర్ 22ను ఎత్తివేయాలి

**దేవనకొండ, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓనంబర్ 22ను ఎత్తివేయాలని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కె లక్ష్మణస్వామి, ప్రిన్సిపల్ వి నరేష్‌కుమార్‌లు డిమాండ్ చేశారు. ఫీజులపై విడుదలైన జీఓనంబర్ 22కు వ్యతిరేకంగా శుక్రవారం నిరసన చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డిగ్రీ కోర్సులకు ప్రభుత్వం ఖరారు చేసిన ఫీజులపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యం ఆగ్రహం వ్యక్తం చేస్తుందన్నారు. అందులో భాగంగా జీఓ22కు వ్యతిరేకంగా నిరసనలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరారు చేసిన నూతన జీఓ నంబరు 22తో చాలీచాలని ఫీజులతో కళాశాలను నడపలేమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# విత్తనాలు సీడ్ స్క్వాడ్ బృందం తనిఖీ

**నందవరం, జూలై 14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నాగులదిన్నె, ఇబ్రహింపురం గ్రామంలో సీడ్ స్క్వాడ్ బృందం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ నాగులదిన్నె గ్రామం కె శివకిరణ్ షాపులో మినప, సద్దలు, వరి, మొక్కజొన్న, పత్తి విత్తనాలు మొత్తం 10,0882 క్వింటాల్‌కి గాను 3.67213 లక్షల రూపాయల అమ్మకాలను నిలుపుదల చేశామన్నారు. ఎరువు, పురుగుమందుల షాపుల్లో నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుల మందులు మాత్రమే రైతులకు అమ్మకం చేయాలన్నారు. అనంతరం షాపులో తగిన రిజిష్టర్, బిల్లుల్లో రైతుల సంతకం తప్పనిసరిగా ఉండాలన్నారు. ఇలా చేయకపోతే డీలర్లకు చర్యలు తప్పవని హెచ్చరికలు జారీచేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్రవంతి, శశిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అసైన్డ్‌భూమి రైతులకు యజమాన్యసంపూర్ణహక్కులు కల్పించిన ఘనత సిఎంకే

**పగిడ్యాల, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అసైన్డ్‌భూమి రైతులకు యజమాన్యహక్కులు కల్పించిన ఘనత రాష్ట్రముఖ్యమం త్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందనీ రాష్ట్రహౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్ గంగిరెడ్డిగారి రమాదేవి, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సగినేల వెంకటరమణ అన్నారు. ఎంఎల్ఏ అర్థర్ అదేశాలమేరకు శుక్రవారం మండల కేంద్రమైన పగిడ్యాలలో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకంచేశారు. అనంతరం బస్టాండులోఉన్న దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరెడ్డి విగ్రహానికి పూలమాలలువేశారు. అనంతర వారు మాట్లాడుతూ రాష్ట్రంలోఉన్న బడుగు బలహీన వర్గాలైన దళితులకు స్మశానవాటిక లేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలుసుకుని ప్రతి గ్రామంలో ఎకరాభూమిని కేటాయించాలనీ సిఎం జగన్మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు రాజు, జయభారత్‌రెడ్డి డాక్టర్ వనజ, జయప్రకాష్, తెలుగు వెంకటేశ్వర్లు, యర్రం వెంకటరెడ్డి, నాగేష్, జయరామిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అవినీతికి పాల్పడుతున్న సచివాలయ అధికారులు

**కోడుమూరు, జూలై 14, ప్రభాతవార్త :** ఎకర పొలం సర్వే చేయడానికి సచివాలయ అధికారులు రూ.3వేలు అడుగుతున్నారని ప్యాలకుర్తి ఎంపిటీసీ సభ్యుడు శాంతప్ప ఆరోపించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి మండల అధ్యక్షురాలు రూతమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో శాంతప్ప మాట్లాడుతూ ప్యాలకుర్తి గ్రామం లో ఉన్న సచివాలయంలో పనిచేస్తున్న సర్వేయర్ రైతుల పొలాలకు సర్వే చేయడానికి వచ్చిన వారి దగ్గర భారీగా ముడుపులు తీసుకుంటున్నారని ఆ అధికారికి చేయ్యి తడపనిదే పనులు చేయడం లేదని మండల స్థాయి అధికారుల దృష్టికి తెచ్చారు. డబ్బులు ఇవ్వనిదే సర్వేయర్ రైతుల పొలాలను సర్వే చేయడం లేదని సభ దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై స్పందించిన అధికారులు ఎంపిటీసీ శాంతప్ప చేసిన ఆరోపణలపై విచారణ చేయిస్తామని కోడుమూరు తాహశీల్దార్ జయ్యన్న తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి రవిప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకునే రైతులకు విత్తనాలు అందు బాటులో ఉండేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. అంతే గాక కోడుమూరు పట్టణంలో విశ్వజిత్, కిరణ్ విత్తన డీలర్లు రైతులకు అందించే విత్తనాలను అధిక ధరలకు విక్రయిస్తున్నడంతో ఈ విషయంపై కర్నూలుకు చెందిన నిఘా అధికారులు దుఖాణాలపై దాడులు చేసి వారి దగ్గర ఉన్న 38వేల రూపాయల విత్తనాలను సీజ్ చేసినట్లు చెప్పారు. అదే విధంగా ఆయా శాఖల అధికారులు గత మూడు నెలల ప్రొగ్రెస్‌పై సభల్లో కోరం స భ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు జడ్పీటీసీ సభ్యులు బరుసు రఘునాథ్‌రెడ్డి, ఎంపిడివో చంద్రశేఖర్, తాహశీల్దార్ జయ్యన్న, కోడుమూరు సర్పంచ్ భాగ్యరత్న, ఎంపిటీసీలు అనురాధ, ఛాముండేశ్వరీ, లక్ష్మీదేవమ్మ, మండల విద్యాశాఖ అధికారి వసంతలక్ష్మీ, మండల ఉపాధ్యక్షులు విజయులరెడ్డి, ఎన్ఆర్ఇజిఎస్ ఎపివో రమాదేవి, వెలుగు అధికారి పుష్పావతి, లద్దగిరి హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అజయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 'రైతులకు మెరుగైన సేవలు అందించాలి - డిఎఒ'

**కొలిమిగుండ్ల, జులై 14, ప్రభాతవార :** నిత్యం రైతుభరోసా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో వుంటూ గ్రామీణ రైతులకు మెరుగైన సేవలు అందించాలని నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు సూచించారు. శుక్రవారం కొలిమిగుండ్ల మండలంలోని ఇటిక్యాల, కొలిమిగుండ్ల రైతు భరోసా కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతుభరోసా కేంద్రాల రికార్డులు, ఉద్యోగుల హాజరు పరిశీలించారు. ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన రైతులకు చేరేలా కృషి చేయాలని ఆయన గ్రామ వ్యవసాయ సహాయకులకు సూచించారు. ఈార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి, గ్రామ వ్యవసాయ సహాయకులు సుబ్రమణ్యం, , సిబ్బంది పాల్గొన్నారు.

# మూర్చవ్యాధితో భక్తుడు మృతి

:-బెంగళూరు వాసిగా గుర్తింపు

**మంత్రాలయం, జూలై 14, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో మూర్చవ్యాధితో ఓ భక్తుడు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తెలిపిన వివారాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన డివెల్ రాఘవేంద్ర(40) అనే భక్తుడు శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చాడు. పవిత్ర తుంగభద్ర నదిలో పుణ్యస్నానం ఆచరించడానికి నదివద్దకు వెళ్ళాడు. అయితే అదే సమయంలో ఈ భక్తుడికి మూర్చవ్యాధి రావడంతో భక్తుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు భక్తుని వివరాలు సేకరించారు. భక్తుడు మృతి చెందినట్లు వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# అట్టహాసంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

**చాగలమర్రి, జూలై14, ప్రభాతవార్త:** చాగలమర్రిలోని వైసీపీ కార్యాలయంలో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలను వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి షేక్ బాబులాల్, మండల అధ్యక్షులు వీరభద్రుడు, మండల కనీ ్వనర్ కుమార్‌రెడ్డిలు కేక్‌కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలు, అభిమానులకు తినిపించారు. ఈ కార్య క్రమంలో మండల ఉపాధ్యక్షులు ముల్లా రఫి, మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం, ఎంపిటిసి ఫయాజ్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ ముల్లా జాబీర్, నాయకులు గణేష్‌రెడ్డి, ఆర్ఎస్ఎస్ రమణ, వెంకటరమణ, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, అబ్దుల్లా, బురానుద్దీన్, ముల్లా ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాఫ్ బుకింగ్ చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు

**చాగలమర్రి, జూలై14, ప్రభాతవార్త:** ప్రతి రైతు తాము సాగు చేసుకుంటున్న పంటలను ఈ క్రాఫ్ బుకింగ్ చేయిస్తేనే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారని వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రాంమోహన్‌రెడ్డి తెలిపారు. శు క్రవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండల వ్యవసాయ సలహా సంఘం, ఆర్‌బీకే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్దతిలో పంటలను సాగు చేసుకుంటే అధిక దిగుబడులు వస్తాయన్నారు. అవశేషాలు దెబ్బతినే క్రిమిసంహారక మందులను వాడకుండా ప్రకృతి సిద్దమైన కషాయాలను వాడాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పొలాల యజమానుల వద్ద కౌలుకు తీసుకునే రైతులు ఆర్‌బీకేల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో కూడా కౌలు కార్డులకు దరఖాస్తు చేసుకోని కౌలు కార్డు పొందవచ్చన్నారు. సబ్ డివిజన్ పరిధిలో 8వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. మండలంలో 9వేల మంది రైతులకుగాను 8250 మంది రైతులు ఈకేవైసీ చేయించుకున్నారని మరో 750 మంది చేయించుకోవాల్సి ఉందన్నారు. ఈనెల 31వ తేది నాటికి ఈకేవైసీ తప ్పనిసరిగా చేయించుకోవాలన్నారు. ఈకేవైసీ చేయించుకున్న వారికి పీఎం కిసాన్ పథకానికి అర్హులవుతారన్నారు. అనంతరం మండల పశువైద్యాధికారి సాయిబాబా పశుబీమా, పశుగ్రాస సాగు పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో రంగనేతాజీ, ఏఈవో మంజుల, సలహా మండలి సభ్యులు, వీఏఏలు, వీహెచ్ఏలు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రిబుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

**- హర్షం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యం**



**గడివేముల, జూలై14, ప్రభాతవార్త ;** 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ట్రిబుల్ ఐటీ ఎంట్రాన్స్ పరీక్షల్లో మండలకేంద్రమైన గడివేములలోని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలకు చెందిన ఎం.వెంకటాద్రి అనే విద్యార్థి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ట్రిబుల్ ఐటీ సీటు సాధించినట్లు కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థి వెంకటాద్రి ట్రిబుల్ ఐటీలో సీటు సాధించినట్లు చెప్పారు. తమ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన, నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఎంట్రాన్స్ పరీక్షల్లో రాణించేలా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ట్రిబుల్ ఐటీకి ఎంపిక కావడంతో ఆ విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి - జెడ్పీటీసీ

**చాగలమర్రి, జూలై14, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులు, సిబ్బందిని, గ్రామ వలంటీర్లను, సచివాలయ సిబ్బందిని చాగలమర్రి మండల జెడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీదేవి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు కోరారు. శు క్రవారం మండలంలోని చింతలచెరువు గ్రామంలో సచివాలయాన్ని తనిఖీ చేసి ప్రజా సమస్యల పై సిబ్బందితో చర్చించారు. శనివారం నుండి సచివాలయా ల్లో ప్రారంభమయ్యే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 11 రకాల సర్టిఫికెట్లు ప్రజలకు ఉచితంగా అందజేయాలన్నారు. ప్రజలు సచివాలయం చుట్టు తిరగకుండా వారి సమస్యలను వెంటనే తీర్చాలన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాల విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. జగనన్న గృహాలు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు జాప్యం చేయకుండా బిల్లులు మంజూరు చేయాలని హౌసింగ్ ఏఈ షఫివుల్లాను కోరారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైనా ఇంటిని నిర్మించుకోవాలని భావిస్తే దరఖాస్తు చేసుకున్న వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సచివాలయ సిబ్బందితో ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జెడ్పీటీసీ లక్ష్మీదేవి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి రాజేశ్వరి కేక్‌కట్ చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు బచ్చు సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరెడ్డి, గణపతిరెడ్డి, లక్ష్మిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నరసింహారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బత్తల నాగరాజు, నాగమునిరెడ్డి, బాలమునిరెడ్డి తదితరులు ఉన్నారు.

# జగనన్న గృహం ప్రారంభం

**చాగలమర్రి, జూలై14, ప్రభాతవార్త:** స్థానిక పులూరు రస్తాలో ఉన్న జగనన్న లేఔట్లలో ఖాజా హుస్సేన్ అనే లబ్దిదారుడు నిర్మించుకున్న జగనన్న గృహాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బాబులాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారుడు ప్రభుత్వ ఆర్థిక సహాయంతో చక్కగా ఇంటిని నిర్మించుకుని సొంతింటి కళను నెరవేర్చుకున్నాడని తెలిపారు. చాగలమర్రిలోని జగనన్న గృహ లబ్దిదారులందరూ ఖాజా హుస్సేన్‌ను ఆదర్శంగా తీసుకుని త్వరితగతిన ఇళ్లను నిర్మించుకోవాలని కోరారు. జగనన్న లేఔట్లల్లో లబ్దిదారులకు తాగునీరు, రోడ్ల సౌకర్యంతోపాటు తదితర అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రభుత్వ మాజీ విప్ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డిల సహాయ సహకారాలతో చాగలమర్రి పట్టణాన్ని అభివృద్ధి పరుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపిటిసి ఫయాజ్, మారె ్కట్‌యార్డు డైరెక్టర్ జాకీర్, ప్రచార కార్యదర్శి పెయింటర్ రఫి, పెయింటర్ షరీఫ్, వార్డు సభ్యుడు బురానుద్దీన్, నాయకులు క్రిష్ణంపల్లె మాబు తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటికి ఎంపికైన వేంపెంట విద్యార్థి



**పాములపాడు రూరల్, జూలై14, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వేంపెంట గ్రామానికి చెందిన బోయసురేంద్రనాయుడు అనే విద్యార్థి ఇడుపులపాయలోని ట్రిపుల్ ఐటి కళాశాలలో ప్రవేశం పొందారు. విద్యార్థి సురేం ద్రనాయుడు వేంపెంట జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాలలో విద్యను అభ్యసించి 10వ తరగతిలో 564 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచి ట్రిపుల్‌ఐటి ప్రవేశం పొందారు. రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఒర్సు రామసుమ్మయ్య విద్యార్థి సురేంద్రనాయుడును అభినందించారు. మండల పరిధిలోని విద్యార్థులు ఈయేడాది మరిన్ని ట్రిపుల్ ఐటి సీట్లు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

# క్షేత్రస్థాయిలో పొలాలకు వెళ్లి ఈక్రాప్ నమోదు చేయండి

**ఆస్పరి, జూలై 14, ప్రభాతవార్త :** ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు వేసిన పంటలను వ్యవసాయ, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి పొరపాటు చేయకుండ ఈక్రాప్ బుకింగ్ నమోదు చేయాలని సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, వ్యవసాయ సలహా మండలి కమిటీ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం రైతుభరోసా కేంద్రం నందు ఎంపిఈఓలు, రైతులతో సమీక్ష సమావేశాన్ని వ్యవసాయాధికారి నరేంద్రకుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీజన్ వర్షాభావం తక్కువగా ఉన్నందున రెడ్ సాయిల్ నందు పత్తి పంటలు వేయకుండ కందులు, జొన్నలు, సద్దలు, ఆముదం మొదలగు పంటలను వేసుకునే విధంగా రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు. మండలంలోని ప్రతిఒక్క రైతు తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ నమోదు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ పెద్దయ్య, ఎంపిటిసిలు రాధాకృష్ణ, తెవుల ప్రకాష్ యాదవ్, పుటకల మర్రి శివారెడ్డి, విజయ్‌కుమార్, మల్లేష్, హార్టికల్చర్ అసిస్టెంట్ జ్యోతిర్మయి, అనిల్ నాయుడు, రైతులు, ఎంపిఈఓలు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందిస్తాం

:- వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్

**హొళగుంద, జూలై 14, ప్రభాతవార్త :** మండలంలోని రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందిస్తామని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదల్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హొళగుంద మండలానికి క్రాప్ ఇన్సూరెన్స్ 2022 రూ.6,15,88,414లు మంజూరైందని తెలిపారు. పిఎం కిసాన్, ఈకెవైసి 686మంది రైతులవి పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే చేయించుకోవాలన్నారు. 2023 బోర్లు, క్రాప్ బుకింగ్ ఈ నెల ఆఖరి వరకు ఆన్‌లైన్‌లో ఉందని రైతులు నమోదు చేసుకోవాలన్నారు. ఎరువులు ఆర్‌బికె సిబ్బంది సకాలంలో తెప్పించేలా ఇన్సూరెన్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు ఈసా, అడ్వైజర్ బోర్డు చైర్మన్ మల్లికార్జున, అగ్రికల్చర్ ఈఓ విరుపాక్షి, వీఏఏస్, వీహెచ్ఏస్, ఎంపిఈఓలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా గడప గడపకు మన ప్రభుత్వం

:- సర్పంచ్ బండారు సుహాసిని

**మద్దికెర, జూలై 14, ప్రభాతవార్త :** నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఆద్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మండలంలో దిగ్విజయంగా జరిగిందని సర్పంచ్ బండారు సుహాసిని అన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల గురించి లబ్దిపొందిన లబ్దిదారులకు పత్రాలు పంపిణీ చేసి అర్హత ఉండి లబ్దిపొందని వారి యొక్క సమాచారం తెలుసుకుని తక్షణమే లబ్ది పొందేవిధంగా చేయాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారని నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న సమస్యలను ప్రజలు నేరుగా మా దృష్టికి తెలుపగా 100శాతం చేసి చూపించి మీ దగ్గరకు మళ్లీ వస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అధికారులు, నాయకులు, కార్యకర్తలకు వాలంటరీలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీఓ నెం. 22ను రద్దు చేయాలి

**నందికొట్కూరు, జూలై 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీఓ నెం. 22ను రద్దు చేసి డిగ్రీ కోర్సుల ఫీజులను పున:పరిశీలించాలని శ్రీసాయిరాం డిగ్రీ కళాశాల యాజమాన్యం డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపి డిగ్రీ కళాశాలల మేనేజ్‌మెంట్ అసోషియేసన్ పిలుపు మేరకు కళాశాలలు స్వచ్ఛందంగా బంద్ పాటించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బిసిల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తా

:- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ ్యక్షులు కేసన శంకర్‌రావు

**ఆలూరు, జూలై 14, ప్రభాతవార్త :** బిసిల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తానని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ ్యక్షులు కేసన శంకర్‌రావు, కర్నూలు జిల్లా అధ్యక్షులు గుడిసె శివన్నలు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో బిసిల సంక్షేమ సంఘం ఆలూరు తాలుక అధ్యక్షుడిగా రంగస్వామిని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిల అభ్యున్నతి కోసం..బిసిల సమస్యల కోసం..బిసిల యొక్క జనాభా ప్రాతిపదికన సీట్లు ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం ఆద్వర్యంలో పెద్దఎత్తున పోరాటాలు చేసేందుకు సంసిద్దం కావాలని వారు పిలుపునిచ్చారు. బిసి సంక్షేమ సంఘంలో పనిచేసేందుకు జిల్లావ్యాప్తంగా తాలుక, మండల, గ్రామ స్థాయిలో పనిచేసేందుకు యువత ముందుకు రావాలని కోరారు. ఆగస్టు నెలలో తిరుపతిలో జరిగే సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆలూరు తాలుక బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ఎండి హళ్లి కురువ రంగస్వామి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి ఆలూరు తాలుక అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్‌రావు, జిల్లా అధ్యక్షులు గుడిసె శివన్న, జిల్లా నాయకులు బిఎన్ టాకీస్ వెంకటేష్, ఆలూరు రామ్మోహన్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బిసిల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేస్తానని రంగస్వామి పేర్కొన్నారు. అనంతరం రంగస్వామిని శాలువా కప్పి పూలమాలతో కురువ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లార్తి వైకాపా యువ నాయకుడు ఎస్‌కె గిరి, నెరణికి మరిమల్ల, రమేష్, ఎండి హళ్లి కురువ తిక్కన్న, పద్మసాలే రఘు, పద్మసాలే పాండురంగ, ప్రహ్లాదరెడ్డి, మల్లికార్జునరెడ్డి, వలకూరు బండ కన్నబాబు, లింగంపల్లి కిష్టప్ప, ఆదోని రామకృష్ణ, బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా కదులుదాం..కార్యక్రమాలను విజయవంతం చేద్దాం - టీడీపీ నాయకులు

**బేతంచెర్ల, జూలై14, ప్రభాతవార్త:** భవిష్యత్ గ్యారెంటీ బస్సు యాత్రకు కలిసికట్టుగా కదిలి విజయవంతం చేసిన విధంగానే భవిష్యత్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కదిలిరావాలని టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి, నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డిలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు విలేకరులతో మాటాడుతూ టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు విడుదల చేసిన భవిష్యత్ గ్యారెంటీ మిని మేనిఫెస్టో బస్సుయాత్రకు 13వ తేది తరలివచ్చినా పార్టీ శ్రేణులకు, ఇతర యంత్రాంగానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే భవిష్యత్‌లో పార్టీ ఆదేశించే కార్యక్రమాలన్నింటిని కూడా అంతకంటే రెట్టింపు ఉత్సాహంతో విజయవంతం చేయాలని నాయకులను, కార్యకర్తలను వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రూబెన్, మేకల నాగరాజు, కౌన్సిలర్ రామగోపాల్, మధు, రామ్మూర్తి, ఐటీడీపీ మాధవ్, అరుణ్‌కుమార్, ఎస్టీసెల్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్ర నాయక్, బీసీసెల్ మండల అధ్యక్షులు చంద్ర, టైలర్ రాముడు, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గూటం శివ, మాజీ ఎంపిటిసి జాకీరుల్లాబేగ్, ఫయాజ్, అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అందుబాటులో ఉండాలి -ట్రాన్సుకో ఎస్ఈ

**జూపాడుబంగ్లా, జూలై 14 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తూ, సంస్థ పురోభివ ృద్దికి దోహదపడాలని ట్రాన్సుకో సూపరింటెండ్ ఆఫ్ ఇంజనీర్ ఉమాపతి కోరారు మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని విద్యుత్ సబ్‌స్టేషన్ తనిఖీ చేసిన ఆయన విద్యుత్ లైన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్టు కొమ్మలను ఎప్పటికపుడు సరి చేస్తూ ఉండాలన్నారు. అదే విధంగా ప్రమాదకర విద్యుత్ స్థంబాలను గుర్తి_ంచి సరి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా, వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వివిధ కారణాలతో ఏర్పడే విద్యుత్ అంతరాయ సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించడపై సిబ్బంది ద ృష్టి సారించాలన్నారు. వినియోగదారుకు అందుబాటులో వుంటేనే సమస్యలు తెలుస్తాయని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సిబ్బంది, అధికారులు పనిచేసే చోట నివాసం ఉండాలని పదేపదే చెబుతున్నామని, అయినా కొందరిలో మార్పు రావడం లేదన్నారు. జెఎల్ఎంలు ప్రతి రోజు డైరీ వ్రాయాలన్నారు. ట్రాన్సుఫార్మర్ల నిర్వాహణ, కాలిపోయిన వాటిని మార్చడంలో నిబంధనలు పాటించాలన్నారు. వ్యవసాయ కనెక్షన్లపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా రైతులు దరఖాస్తు చేసుకున్న నెలలోపు కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయ కనెక్షన్లకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, వాటికి నెల రోజులలోపు ఎందుకు కనెక్షన్లు ఇవ్వలేదు అనే విషయాలపై ఆరా తీసి స్థానిక ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ తీగలు ఎక్కడైనా కిందకు ఉన్నా, స్థంబాలు ఒరిగిపోయినా, ట్రాన్సుఫార్మల సమస్యలు ఎమైనా వున్నవా అనే వాటిపై సర్వే చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమస్యలన్నింటిని జెఎఎస్ యాఫ్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్ఈతో పాటు లైన్ ఇన్‌స్పెక్టర్ కోటేష్, లైన్‌మెన్ నాగభూషణం, సిబ్బంది వున్నారు.

# ఎంపీ నిధులతో పొలాలకు వెళ్లే రహదారి పనులు పూర్తి

**మిడుతూరు, జూలై14, ప్రభాతవార్త ;** మండలంలోని పీరుసాహెబ్‌పేట నుంచి నాగలూటి గ్రామానికి వెళ్లే పొలాల రహదారి చదును నిర్మాణం పనులు ఎంపీ పోచబ్రహ్మానందరెడ్డి మంజూరు చేసిన నిధులతో పూర్తి అయ్యాయి. ఎంతోకాలంగా ఈ రహదారి మరమ్మతులకు నోచుకోక రైతులు పొలాల వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అయితే గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్‌రెడ్డి, వైకాపా నాయకులు కైప శ్రీధర్‌రెడ్డిలు ఈ సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎంపీ రహదారి నిర్మాణానికి దాదాపు రూ.20 లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో ఆ నిధులతో పనులు చేపట్టి పూర్తి చేయడంతో రైతు సమస్య పరిష్కారమయ్యిందని ఈ సందర్బంగా రైతులు ఎంపీకి తెలిపారు.

# కుడి,ఎడమ కాలువ పనులను పూర్తి చేయాలి

**- కుడి,ఎడమ కాలువలను పరిశీలించిన అఖిలపక్ష కమిటీ నాయకులు**



**పత్తికొండ, జూలై14, ప్రభాతవార్త:** మండలంలోని పందికోన-కొత్తపల్లె రిజర్వాయర్ కింద ఉన్న కుడి, ఎడమ కాలువలను పూర్తిచేసి తక్షణమే పంట కాలువలకు నీరు వదలాలని అఖిలపక్ష కమిటీ నాయకులు బి.రామచంద్రయ్య, లోక్‌సత్తా పార్టీ ఆనందాచారి, తెలుగుదేశంపార్టీ నాయకులు రామనాయుడులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కుడి, ఎడమ కాలువలను పూర్తి చేయాలని, పంట కాలువలకు నీరు వదలాలని లేనియెడల అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంటలు సాగు చేసుకోవడానికి పిల్ల కాలువలకు నీరు వదలాలన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు పూర్తిచేసి పొలాలకు సాగునీరు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుడి, ఎడమ కాలువల పనులు పూర్తి చేసి ఉంటే దాదాపు 60వేల ఎకరాల పంట పొలాలకు నీరు ఇవ్వవచ్చునని కనీసం పత్తికొండ, దేవనకొండ మండలల్లో 20శాతం రైతులు వ్యవసాయం చేసే అవకాశం ఉందని ఇప్పటికే వర్షాలు కురవక రైతులంతా ఆకాశం వైపు చూస్తున్నరన్నారు. 15రోజులు పడితే రైతులు విత్తనాలు వేసుకునే అవకాశం లేకుండాపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికేకర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో వర్షాలు పండి ఉంటే తుంగభద్ర, కృష్ణ నదులు పారే అవకాశం ఉందన్నారు. కింద ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే కుడి, ఎడమ కాలువల పనులను పూర్తి చేసి ఉంటే ఆ నదులు పారే నీటిని ఎత్తిపోతల ద్వారా మన దగ్గర ఉన్న రిజర్వాయర్‌ను నింపుకుని రాయలసీమ జిల్లాలో కొంత తాగునీరు అవసరం తీరేదని తెలిపారు. 106 చెరువుల నీరు నింపే పనులను పూర్తి_ చేయకపోవడంతో గత 8 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు రైతులను నిర్లక్ష్యం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 365 జీవోను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. కుడి, ఎడమ కాలువలను పూర్తి చేసేంతవరకు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని పట్టుకుంటే దైవాన్ని చేరుకున్నట్లే

**అవుకు, జూలై14, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని కొండమనాయునిపల్లె గ్రామంలో రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా శుక్రవారం భూమిపూజ, కుంకుమార్చణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవం ధర్మరూపంలో ఉన్నాడని తెలిసి ధర్మ జీవనాన్ని సాగిస్తే అది ధర్మరూపంలో ఉన్నా దైవాన్ని ఆరాధించినట్లే అవుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం హిందు ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్మం యొక్క విశిష్టతను గురించి ఈ సందర్భంగా కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఎం.శ్రీనివాసరరెడ్డి, గ్రామపెద్దలు ఎన్.నారాయణరెడ్డి, వై.వి.శివారెడ్డి, వై.శ్రీనివాసరెడ్డి, విశ్వనాథరెడ్డి, నడిపి శివారెడ్డి, బోయ జయరాముడు, జయమ్మ, ఎరుకల బాలసుంకన్న, సుబ్బమ్మ, జునుంతల గ్రామ మాజీ సర్పంచ్ పి.భాస్కర్‌రెడ్డి, బోయ నాగేంద్రుడు, ఎం.ప్రకాష్‌రెడ్డి, లక్ష్మిదేవి, వెలుగు సూరుడు, వెంకటప్ప మరియు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీమఠానికి రూ.లక్ష విరాళం

**మంత్రాలయం, జూలై 14, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠానికి ఓ భక్తుడు రూ.లక్ష విరాళం ఇచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ వెంకటేష్‌జోషి శుక్రవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు బెంగళూరు పట్టణానికి చెందిన డాక్టర్ కృష్ణ అనే భక్తుడు నిత్య అన్నదానానికి విరాళం అందించినట్లు చెప్పారు. వీరిని శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.

## ఉరి వేసుకొని వివాహిత ఆత్మహత్య



**ఆదోనిటౌన్, జూలై14, ప్రభాతవార్త ;** పట్టణంలోని అమరావతి కాలనీకి చెందిన సుధాకర్ భార్య అయ్యమ్మ(21) ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. వన్‌టౌన్ సీఐ విక్రమసింహా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భర్త సుధాకర్, అత్త కలిసి తెర్నెకల్ గ్రామంలో పెళ్లికి తెర్నెకల్ గ్రామంలో పెళ్లికి వెళ్లారు. మామ ఉదయం పనినిమిత్తం బయటకు వెళ్లాడు. సాయంత్రం వచ్చి చూసేసరికి లోపల తలుపులు వేసుకొందని, ఎంత అరిచినా తలుపులు తెరవకపోవడంతో వెంటనే వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, సీఐ విక్రమసింహా సంఘటనా స్థలానికి వెళ్లి తలుపులను పగలగొట్టి లోపల చూస్తే అయ్యమ్మ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే ఎందుకు ఉరి వేసుకుని చనిపోయిందన్న వివరాలు తెలియాల్సి ఉందని సీఐ చెప్పారు. అలాగే స్థానికులతో సీఐ విచారణ చేపట్టారు. మృతురాలిది కోసిగి గ్రామం అని, భర్త బేల్దారి పని చేసేవాడన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపండి : డీయస్పీ



**ఆదోనిటౌన్, జూలై14, ప్రభాతవార్త ;** అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, నాటుసారా, అక్రమ మద్యం సరఫరాను పూర్తి స్థాయిలో అరికట్టేలా చర్యలు తీసుకోవాలని డీయస్పీ శివనారాయణస్వామి ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా ఎస్పీ క్రిష్ణకాంత్ ఆదేశాల మేరకు డీయస్పీ శుక్రవారం 5 గంటల సమయంలో ఆదోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వన్‌టౌన్, టూ టౌన్, త్రీటౌన్, తాలూకా సీఐలు, ఎస్ఐలు, పోలీసు కానిస్టేబుళ్లతో సమావేశమయ్యారు. అక్రమ మద్యం, నాటుసారా తరలింపు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు పట్టణంలోని వాల్మీకినగర్, భావాజీపేట, గుండ్లగేరిలలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టారు. 20 లీటర్ల నాటుసారాయి, రికార్డులు సరిగా లేని 16 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు డీయస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకై చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అక్రమ మద్యం, నాటుసారాపై ప్రత్యేక నిఘా ఉంచామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు జయశేఖర్, వీరయ్య, రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యర్రగుంట్లలో.. బాలిక కిడ్నాప్‌యత్నం



**నంద్యాల క్రైం, జులై 14, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శిరివెళ్ల మండలంలోని యర్రగుంట్లలో శుక్రవారం 4వ తరగతి చదువుతు న్న పూజిత అనే పాపను గుర్తుతెలియని దుండగులు కిడ్నా యత్నం కలకలం సృష్టించింది. బాలిక తల్లిదండ్రులు ఉదయం పొలం పనులకు వెల్లగా... కొందరు ముసుగులు ధరించి పూజిత కు మత్తుమందు ఇవ్వడంతో సృహకోల్పోయింది. అపై మిద్దెపైన బాలికను తాళ్ళతో బంధించి దుండగులు పరార్ అయ్యారు. తరువాత పాపకు సృహవచ్చి కేకలు వేయ డంతో స్థానికులు పైకి వెళ్లి చూసి పాపను కాపాడారు. పాప కిడ్నాప్ యత్నం ఎందుకు చేశారు. ఏవరు చేశారో పోలీసుల కోణంలో విచారణలో తెలియాల్సి ఉంది.

## పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యం




**నంద్యాల క్రైం, జులై 14, ప్రభాతవార్త:** పోలీస్‌సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఉన్నామని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి పేర్కొన్నారు. సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తునా న్నమని ఆయన తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రమైన పోలీస్ కార్యాలయంలో పోలీసులకు గ్రీవెన్స్‌డే నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్ల అయా విభాగాల్లో విదులు నిర్వహిసు_న్న సిబ్బంది బదిలీలు, ముచువల్ ట్రాన్స్‌ఫర్లు, మెడికల్ గ్రౌండ్స్ రిక్వెస్టు బదిలీలపై జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. సిబ్బంది సమస్యలు విన్న ఆయన తగిన పరిష్కారం చూపుతామని భరోసా కల్పించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇస్తు ప్రతే ్యక చర్యలు తీసుకున్నామని తెలిపారు. సిబ్బంది పోలీస్ గ్రీవెన్స్‌లో సమస్యలు ఉంటే నిర్భయంగా చెప్పుకోవచ ్చని తెలిపారు. అనినిత్యం విధి నిర్వహణలో సతమత పడే సిబ్బంది సమస్యలను తొలగించి ప్రజలకు మెరుగైన సేవలను అందించడమే లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ జి వెంకటరాముడు, ఎస్పీ సిసి నాగరాజులు పాల్గొనా న్నరు.

# మామయ్య.. బ్యాంకు చుట్టు తిరుగుతున్నా.. కనికరించవా..!

**కోవెలకుంట్ల, జూలై 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉన్న ప్రతి చిన్నారికి తాను మామయ్యను అవుతానని ఎవరు తమ పిల్లలను బడి బయట ఉంచరాదని అమ్మవడి అందరికి అందిస్తారని బటన్ నొక్కుతున్నావు కాని నొక్కడములో ఏమైన తేడా ఉందేమో మాయాయ్య కాస్త చూడరాదు అంటు చిన్నారులు అంటున్నారు. వివరాలోకి వెళ్లితే రాష్ట్రంలో ఉన్న చిన్నరులందరికి అమ్మవడి పథకము ప్రవేషపెట్టి ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి అమ్మవడి వర్తిస్తుందని పాదయాత్రలో మాట చెప్పి అదికారములోకి వచ్చిన పిదప మాట మార్చి ఇంట్లో ఒక్కరికే అంటు దానికి కుదించారు. అదికూడా యాత్రలో రూ 15000అంటు ప్రచారము చేసుకున్నారు. కాని అందులో పాఠశాల్లో మరుగుదొడ్లంటు మరో ఖర్చు అంటు దానికి కూడా రూ 13000కే పరిమితము అయింది .అది అయిన సరే సక్రమంగా పడుతుంది అంటే అది కాస్త కరెంటు బిల్లు అదికముగా వచ్చిందని కోత విదించడము మరోక కారణము అయింది. దీనితో రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఈ పథకానికి దూరము అయ్యారనే విమర్శలు ఉన్నారు. సరే అన్ని సక్రమంగా ఉన్నవారికి అయినఖాతాలో జమ అవుతుందను కుంటే నేటికి బటన్ నొక్కి దాదాపు 15రోజులుపైన అయిన కూడా కేవలము 40శాతము మందికి మాత్రమే బ్యాంకులో జమ అయింది. మిగతా 60శాతము మంది చిన్నారులు తల్లిదండ్రులు బ్యాంకు చుట్టు తిరగడము వారి వంతు అయింది. దీనితో పిల్లలను బడికి పంపాలా వద్దనే నీ మాసలో చిన్నారుల తల్లిదండ్రులు



అలోచిస్తున్నారనే వాదన వినిస్తుంది. ఏ బా ్యంకు వద్ద ఏ తల్లిని కదిలించిన మాకు పడలేదని చెప్పడము కనిపిస్తుంది. అందుకే జగన్ మామాయ్య బటన్‌నొక్కడముతో తేడా ఏమైన ఉందా కాస్త చూడాలని చిన్నారులు అంటున్నారు.

## నిరుద్యోగ సమస్య పరిష్కారించడానికే జాబ్ మేళా : ఎమ్మెల్యే




**నందికొట్కూరు, జూలై 14, ప్రభాతవార్త :** నియోజకవర్గంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిరుద్యోగులు తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరడంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శుక్రవారం స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్‌మేళా కార య్రక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నిరుద్యోగల గురించి మాట్లాడుతు దాదాపు 15 ప్రముఖ కంపెనీలు ఇక్కడికి వచ్చాయని ఆర్హత కలిగిన వారు ఇందులో దరఖాస్తులు చేసుకొని ఉపాధి పొంద వచ్చునని ఆయన తెలిపారు. ఈ జాబ్ మేళాలో యువతీ యువకులు పాల్గొని 225 మంది తమ ప్రతిభతో వివిధ కంపెనీలలో ఎన్నిక కావడంతో ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి దీప్తి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ప్రతాపరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత, వివిధ కంపెనీల అధికారులు పాల్గొన్నారు.

## 'సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం - ఎమ్మెల్యే కాటసాని'

**కొలిమిగుండ్ల, జులై 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మానస పుత్రిక సచివాలయ వ్యవస్థతో గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాధ్యమైందని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని హనుమంతుగుండం, నాగిశెట్టిపల్లె, బి.ఉప్పలూరు గ్రామాలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మెన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా గ్రామ వైసీపీ నాయకులు సత్తిగారి రామిరెడ్డి, వైఎస్ ఎంపిపి క్రిష్టారెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య తదితరులు ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. అయా కుటుంబాలకు ఇప్పటి వరకు అందిన సంక్షేమ పథకాల జాబితాను వారికి అందించారు. ఈ సందర్బంగా సంక్షేమ పథకాల అమలులో సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వాలంటీర్ల ఏర్పాటుతో ప్రజల గడప వద్దకే సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఇటువంటి మంచి వ్యవస్థలను కూడా ప్రతి పక్షాలు విమర్శిస్తూ, రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే వాపోయారు. వివిధ రకాల ప్రథకాలతో ప్రతి ఇంటికే మేలు చేసిన ఘన చరిత్ర సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదని కాటసాని అన్నారు. ఈ సందర్భంగా హనుమంతుగుండం గ్రామ రైతులు, ప్రజలు పొలాల రస్తాను బాగు చేయాలని ఎమ్మెల్యే కాటసానికి విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే, జడ్పీచైర్మేన్ రహదారి ఏర్పాటుపై



పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ధోనీ ఆల్‌ఫ్రేడ్, ఎంపిడిఒ ప్రసాదరెడ్డి, పశువైద్యాధికారిణి పద్మావతి, ఏఒ జ్యోతి, వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి, వైసీపీ నాయకులు సత్యాల్‌రెడ్డి, తోళ్లమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, తిమ్మనాయినిపేట కుమార్, ఎర్రగుడి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ కంబగిరిస్వామి, నందిపాడు గ్రామ సర్పంచ్ గుర్విరెడ్డి, మహేశ్వరరెడ్డి, బీగాల వెంకటసుబ్బయ్య, అబ్దులాపురం నారాయణరెడ్డి వివిధ గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి తహాశీల్దార్ సస్పెన్షన్

**క్రిష్ణగిరి, జులై14, ప్రభాతవార్త :** క్రిష్ణగిరి తహాశీల్దార్‌గా పనిచేస్తున్న పురుషోత్తంను జిల్లా ఉన్నతాధికారులు సస్పెన్షన్ విధించారు. శుక్రవారం తహాశీల్దార్ పురుషోత్తం విడియెకాన్ఫరెన్స్‌లో ఉండగా ఉత్తర్వులు వచ్చాయి. దీంతో తహాశీల్దార్ జిల్లాకార్యాలయానికి తరలివెళ్లారు. ఈ తహాశీల్దార్‌పై అమకతాడు, మన్నెకుంట గ్రామాల్లో ఉన్న భూముల్లో అవకతవకలు జరిగినట్లు జిల్లా అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో వారు సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేసినట్లు సమాచారం.

## విషయ అవగాహనతో మాట్లాడాలి

### - వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు

**బేతంచెర్ల, జూలై14, ప్రభాతవార్త:** డోన్ నియోజకవర్గం టీడీపీ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి విషయాన్ని అవగాహన చేసుకుని ఆరోపణలు చేయాలని లేనిపోని మాటలు చెబితే రాబోయే కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వైసీపీ ముస్లిం మైనార్టీ నాయకులు ముర్తుజావలి, అల్తాఫ్, నజీర్ అహమ్మద్, సత్తార్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయం నందు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా భవిష్యత్ గ్యారెంటీ బస్సుయాత్రలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా ఖండించారు. షాదిఖానాకు శేషారెడ్డి పేరు పెట్టడానికి కారణం 1955లోనే శేషారెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్నో సేవలు అందించడం జరిగిందని అలాగే గ్రామంలో సామాజిక, విద్యా, వైద్య పరమైనటువంటి ఎన్నో సేవ కార్యక్రమాలు వారి సొంత నిధులతో చేయడం జరిగిందన్నారు. బేతంచెర్ల పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి కూడా శేషారెడ్డి చేసిన కృషే కారణమని వారన్నారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకునే ముస్లిం మైనార్టీ రావ్‌బహదూర్ శేషారెడ్డి షాదిఖానా అని పేరు పెట్టడంలో ముస్లింలుగా తాము తీసుకున్న నిర్ణయమేనని వారన్నారు. ఇన్ని రకాలుగా సేవలు చేసిన వ్యక్తిని షాదిఖానాకు పేరు పెట్టడంలో తప్పు ఏమిటో టీడీపీ నాయకులే చెప్పాలని వారన్నారు. అలాగే శేషారెడ్డి ఉన్నత పాఠశాలలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి అమ్ముకుంటున్నారని



ఆరోపించడం సరికాదని అలా అయితే డోన్ గర్ల్స్ హైస్కూల్‌లో గర్ల్స్ బ్లాక్‌ను సొంత నిధులతో నిర్మించడం జరిగిందని దానిని కూడా స్వాధీ నం చేసుకుని అమ్ముకుంటున్నాడా అని వారు ప్రశ్నించారు. అవగాహన లేకుండా లేనిపోని బురద జల్లేందుకు ప్రయత్నం చేస్తే ఆ బురద తిరిగి తమ మీదే పడుతుందన్న విషయాన్ని టీడీపీ నాయకులు గుర్తించాలని హితవు పలికారు. ముర్తుజావలి మాట్లాడుతూ తన పై పామాయిల్ స్కామ్‌లో ప్రమేయం ఉందని ఆరోపిస్తున్న సుబ్బారెడ్డి తాను ఎక్కడైనా పెట్టుబడి పెట్టి ఉన్నా అందులో నాదేదైనా పాత్ర ఉందని నిరూపించినా నీవు ఏమి చేయమంటే అది చేసేందుకు నేను సిద్ధమని సవాల్ విసిరారు. తాను 30ఏళ్ల నుండి రాజకీయం చేస్తున్న రెండు సెంట్ల ఇంటిలోనే ఉంటున్నానని నీలాగా వాహనాలు, పెద్ద పెద్ద బిల్డింగ్‌లు కట్టించుకోలేదని ఇదే నీ రాజకీయ జీవితానికి నా రాజకీయ జీవితానికి వ్యత్యాసమని ఆయన అన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా సరే తన పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ఆయన అన్నారు. ఇకనైనా ఆరోపణలు చేసేటప్పుడు అవగాహనతో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు సందాని, కలాం, అమీర్ హుస్సేన్, ముస్తఫా, అజాం, సలీమ్, రఫి తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు గ్రంధాలయ సేవలు అందిస్తాం



**కర్నూలు విద్య, జులై 14, ప్రభాతవార్త:** గడప గడపకు గ్రంధాలయ సేవలు అందిస్తామని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్దూరు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈమేరకు చైర్మన్ అధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్ర గ్రంధాలయం నుండి కోట్ల సర్కిల్ జిల్లా కోర్టు, మున్సిఫ్ కోర్టు మీదుగా వందలాది మంది విద్యార్థులు, మేధావులు, ప్రజలు గ్రంధాలయ సిబ్బందితో కలిసి కర్నూలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర ్భంగా సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్ష మందిని గ్రంధాలయ సభ్యులుగా చేర్పించడమే లక్ష్యంగా గడప గడపకు గ్రంధాలయం పేరుతో గ్రంధాలయ చైతన్య ర్యాలీలు నిర్వహిసు_న్నామని తెలిపారు. ప్రజలకు మరింత అందుబాటులోకి గ్రంధాలయ సేవలు విస్తరింపచేస్తామని వెల్లడించారు. ప్రతి కుటుంబం నుండి ప్రతిఒక్కరు గ్రంధాలయానికి వచ్చి గ్రంధాలయ సేవలు వినియోగించుకోవాలని సుభాష్ పిలుపు నిచా ్చరు. విద్యార్థులు, మేధావులు, ప్రజలందరు వందరూపాయలు చెలి ంచి గ్రంధాలయంలో శాశ్వత సభ్యత్వం తీసుకోవాలని బోస్ విజ్ఞప్తి చేశారు. ప్రతిఒక్కరికి అవసరమైనటువంటి అన్నిరకాల పుస్తకాలు జిల్లాలో ప్రతి గ్రంధాలయం నందు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అలోచనా విధానం మేరకు గ్రంధాలయాలను ప్రజలకు మరింత ఉపయోగపడేలా అధునాతన టెక్నాలజీతో డిజిటల్ గ్రంధాలయాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో భాగంగా కొత్తకోట ప్రకాష్‌రెడ్డికి మరియు న్యాయవాదులు రవి గువేర, చంద్రుడు, సుబ్బయ్య తదితరులకు గ్రంధాలయ సభ్యత్వం చేర్పించారు. ర్యాలీలో కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ గంగాధర్‌రెడ్డి, గ్రంధాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కె ప్రకాష్, మద్దిలేటి, సీనియర్ డిప్యూటి లైబ్రెరియన్ పెద్దక్క, లైబ్రేరియన్స్ రాఘవరెడ్డి, గోవిందరెడ్డి, కృష్ణారెడ్డి, బషీర్ బాషా, చంద్రమ్మ, నసిమా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డా.శంకర్ శర్మ ఆర్థిక సాయంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణి

**కర్నూలు విద్య, జులై 14, ప్రభాతవార్త:** స్థానిక బుధవారం పేటలోని ఆదరణ డేకేర్ సెంటర్ నందు శుక్రవారం వృద్ధులకు డాక్టర్ శంకర్ శర్మ ప్రముఖ గ్యాస్ట్రో ఏంట్రాలజిస్ట్ ఆర్థిక సాయంతో దుప్పట్లు వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ గారు ప్రముఖ గ్యాస్ట్రో ఏంట్రాలజిస్ట్ మాట్లాడుతూ సీజన్లో మార్పులను వస్తున్నాయి కాబట్టి నిరుపేదలైన వృద్ధులు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే వృద్ధులు చర్మాన్ని కొబ్బరి నూనెతో ఉదయం రాత్రి కొద్దిగా రాసుకుని ఉంటే సరి సమస్యలకు దూరంగా ఉండొచ్చు నిరుపేదలైన వారిపట్ల కొద్దిగా ప్రేమ ఆదరణ చూపిస్తూ చేతనైనంత సహాయం అందిస్తారని ఇలాంటి కార్యక్రమాలు నేను చేస్తున్నాను. వృద్ధులకు నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని నా శక్తి కొలది కొద్దో గొప్పో సమాజానికి సహాయం చేస్తే కార్యక్రమం కాబట్టి తోటి ప్రజలకు చేతనైనంత సహాయం చేయాలని నా కోరిక ఈ సంస్థను నడుగుతున్న రంజిత్ కుమార్ అభినందించడం నాకు ఎంతో ఆనందం కలిగించిందన్నారు. అలాగే ఈ సంస్థను నడుగుతున్న రంజిత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో మంది ధనికులు ఉన్నారు కానీ పేదలకు సాయం చేయలేనివారు వారి ఆకలి తీర్చలేనివారు శంకర్ శర్మ గారు



ఎంతో ఉదారమైన మనసుతో ఎన్నో కార్యక్రమాలు మాలాంటి వారికి సంస్థలకు వారు సహాయం అందిస్తూ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు వృద్ధులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఇలా వస్తారు.....అలా వెళ్తారు....

### -మాకు రోడ్డు వేయండి...మీకు ఓట్లు వేస్తాం...

### - నంద్యాల ఎమ్మెల్యే రవిని నిలదీసిన ఎం చింతకుంట్ల గ్రామస్థులు



ఎమ్మెల్యేను శిల్పాను నిలదీస్తున్న మహిళలు

**నంద్యాల, జులై 14, ప్రభాతవార్త:** గడప గడపకు కార్యక్రమంలో భాగంగా నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి శుక్రవారం గోస్పాడు మండలం ఎం చింతకుంట్ల గ్రామానికి వెళ్లారు. అక్కడి వెళ్లిన ఎమ్మెల్యేకు కాలనీ వాసులు అడిగిన ప్రశ్నలకు ఊపిరి సలఫనియ్యకపోయారు. అనుకోని సంఘటన అకస్మాత్తుగా జరగడంతో శిల్పా నిచ్చేష్టుడై ఉండిపోయారు. కాలనీ వాసులు ఎమ్మెల్యే శిల్పానుద్దేశించి ఇలా వస్తారు..అలా వెళ్తారు వచ ్చనపు ్డల్లా చేస్తాం చుస్తాం అని చెప్పుపోతుంటారు. మా కాలనీకి రోడ్డు వేస్తేనే మేం ఈసారి మీకు ఓట్లు వేస్తామని ఎదురుగా చెప్పడంతో ఎమ్మెల్యే ఖంగుతిన్నారు. కాలనీ సమస్యలపై స్పందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఎన్నోసారు ఇలా వచ్చారు అలా పోయారు. వైసీపీ గ్రామ నాయకుడు వంగూరి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ మోకాళ్లలోతు గుంతలు ఉండేవి అని ఇవన్ని పూడ్చింది మేం కాదా అంటూ ప్రశ్నించారు. అయినప్పటికి కాలనీ వాసులు శాంతించకపోవడం విశేషం. కాలనీ వాసులం దరు ఏకమై అభివృద్ధి కావాలని కోరారు. ఎమ్మెల్యే శిల్పా మాట్లాడుతూ మేం మిమ్ములను ఏమి అడగడం లేదు మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడుగుతున్నానని చెప్పారు. గతంలో వైసీపీ పార్టీకే ఓటు వేశామని అభివృద్ధి చేస్తారని కాంక్షించామని తెలిపారు. ఈసారి మా కాలనీకి రోడ్డు వేస్తే తప్ప వైసీపీకి ఓటు వేసే పరిస్థితి ఉండదని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు నిక్కచ్చిగా చెప్పారు. దీంతో అక్కడి నుంచి ఎమ్మెల్యే కదిలిపోయారు. ఈసంఘటనతో ప్రజల్లో ఒకవిధమైన అలోచనా విధానాన్ని రగిలించారు. పరిస్థితుల ప్రభావంతో ప్రజలు ఇంత చైతన్యవంతులు కావడం విశేషం.

## అన్ని వర్గాల వారికి చేదోడుగా నిలిచిన ఏకైక పార్టీ వైసిపి : ఎమ్మెల్యే



**ఆదోని రూరల్, జూలై 14, ప్రభాతవార్త :** అన్ని వర్గాల వారికి చేదోడుగా నిలిచిన ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని నియోజకవర్గ ఎమ్మెల్యే వై సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిన్నగోనెహాల్ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సాయి గ్రామంలో గడప గడపకు తిరుగుతూ సంక్షేమ పథకాలు వివరిస్తూ వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతవరకు అందాయని తెలుసుకుని అన్ని అర్హతలున్న ప్రతిఒక్కరికి పథకాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ్య సాయి మాట్లాడుతూ ప్రజలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చిన ప్రకారం ప్రతి గ్రామంలో నవరత్నాలు అందాలని ఎవరు కూడా పథకాలు రాలేని నిరాశ పడకూడదని సంకల్పించి జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందినప్పుడే ఆ యొక్క ఫలాలు అభివృద్ధి దిశగా చిగురుస్తాయన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి రూ.13500లు రైతుభరోసా, క్రాప్ ఇన్సూరెన్స్, సబ్సీడీ ఎరువులు, ఆర్‌బికె ద్వారా వివిధ సేవలు, అమ్మఒడి, విద్యాకానుక ఇలా తదితర సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతిఒక్కరికి అండగా నిలిచారన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మీరందరు ఆశీర్వదించి ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మధుసూదన్, పట్టణ అధ్యక్షులు దేవా, ఎంపిడిఓ గీతావాణి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఆర్ఐ జయరాంరెడ్డి, రాఘవరెడ్డి, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపిటిసి వీరేష్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, సిఐ నారాయణరెడ్డి, శ్రీలక్ష్మి, మంజుల, ఆనంద్, చిన్నఈరన్న తదితరులున్నారు.

## రానున్న ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం



**ఆదోని, జూలై 14, ప్రభాతవార్త :** రానున్న 2024ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్లు భాస్కర్‌రెడ్డి, దేవేంద్రప్పలు అన్నారు. శుక్రవారం మండలంలోని సలకలకొండ, దిబ్బనకల్లు, అలసందగుత్తి గ్రామాల్లో వారు పర్యటించి నాయకులు ప్రతాప్, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, సర్పంచ్ లక్ష్మన్న, సోమశేఖర్, మునయ్య, ఉరుకుందరెడ్డిలను కలిసి పార్టీ అభివృద్ధి గురించి చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం పార్టీలోని నాయకులు, కార్యకర్తలను కలుస్తున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. అందుకు నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతం కొరకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ ఫకృద్దీన్, సాదీ రవూఫ్, మాజీ కౌన్సిలర్లు రామచంద్ర, మల్లికార్జున, టిడిపి నాయకులు ఇస్వి షేక్షావలి, నారాయణపురం శేక్షావలి, మల్లేష్, సీనా, రాముడు, సలకలకొండ రామకృష్ణ, బద్రి స్వామి, అలసందగుత్తి అంజి, పెద్దహరివాణం రమేష్ తదితరులున్నారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి

### విద్యార్థులతో నాడు నేడు పనులు వార్త కథనానికి స్పందన



**కొత్తపల్లి, జూలై13 , ప్రభాతవార్త ;** విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కొత్తపల్లి మండల విద్యాధికారి శ్రీరాములు జడ్డువారిపల్లె మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలసిబ్బందికి సూచించారు. గురువారం జడ్డువారిపల్లె మండల పరిషత్ ప్రాథమికపాఠశాల లో నాడు నేడు పనులకు విద్యార్థులు క్యూరింగ్ చేసిన ఘటనపై శుక్రవారం ఆయన విచారించారు విద్యార్థులతో ఎందుకు నీరు పోయించారో రాత పూర్వకంగా నివేదిక ఇవ్వాలని పాఠశాలసిబ్బందికి సూచించారు. హాజరు పట్టికను పరిశీలించి పాఠశాలలో 27 మంది విద్యార్థులు ఉండగా 19 మంది విద్యార్థులు మాత్రమె హాజరయ్యారు. ఇంకా 30 శాతం విద్యార్థులు ఎందుకు పాఠశాలకు హాజరుకాలేదని ఆయన పాఠశాలసిబ్బందిని ప్రశ్నించారు. అనంతరం విద్యార్థుల నైపుణ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు సక్రమంగా సమాధానం చెప్పకపోవడంతో పాఠశాలసిబ్బందిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలనా న్నరు.